Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 18-8-42 * No. 133

పత్రికా స్వాతంత్ర్యనిరోధం:

కలకత్తా జాతీయపత్రికల అసమ్మతి

21 నుండి ప్రకటింపకుండునట్లు నిశ్చయము

ఆంగ్ల దేశభాషాపత్రికా సంపాదకుల సభ

కలకత్తా, ఆగస్టు 17:—

కలకత్తాలో ఇంగ్లీషులోను దేశభాషలలోను వెలువడుతూవున్న 14 పత్రికల అధికారులు సంపాదకుల సభ నేడు జరిగింది. ఈ సభకు బసుమతిపత్రికా సంపాదకులు హేమేంద్ర ప్రసాదఘోషుగారు అగ్రస్థుత వహించిరి. ఇండియా దొరతనమువా రిటీవల పత్రికల సహజస్వాతంత్ర్యమునకు నిరోధమును కలిగించే ప్రకటనను చేసినందున దీనిపట్ల అసమ్మతిని తెలుపుటకు యీ నెల 21 వ తేదీ శుక్రవారము నాడు వుదయమునుంచిన్నీ యీ పత్రికలను ప్రకటించకుండా వుండుటకు వీరు నిశ్చయించారు. అందువల్ల యీనెల 21 వ తేదీనుంచి యీ దిగువ తెలుపబడిన పత్రికలు వెలువడవు.

అమృతబజారు, యుగాంతరు, హిందూస్థాను స్టాండర్డు, ఆనందబజారు, అడ్వాన్సు, విశ్వామిత్ర, మాతృభూమి, వసుమతి, టెలిగ్రాపు, భారతు, లోకమాన్య, డెయిలీకృషిక, జాగ్రతి, ప్రత్యహ. (అ. ప్రె.)

నాగపూరులో పత్రికల కార్యాలయముల సోదా అరెస్టులు

నాగపూరు, ఆగస్టు 17:—

నేడు వేకువజామున పోలీసువారు నాగపూరు టైమ్సు అనే యింగ్లీషు దిన పత్రిక కార్యాలయమును, నవభారత అనే హిందీ దినపత్రిక కార్యాలయమును, ఇండిపెండెంటు అనే యింగ్లీషువారపత్రిక కార్యాలయమును యీ మూడు పత్రికల మేనేజరులయిల్లను సోదాచేశారు. నవభారతు పత్రికయజమానిని అరెస్టుచేశారు. ఇండిపెండెంటు పత్రిక సంపాదకుడు కాంగ్రెసు నాయకుడు గనక అతనిని గతవారములోనే అరెస్టు చేశారు. (అ. ప్రె)

నేషనలు హెరల్డు పత్రిక ప్రకటించబడదు

లక్నో, ఆగస్టు 15:—

ప్రస్తుతస్థితిలో యీ పత్రికను ప్రకటించినయెడల యిది సరిగా పనిచేయజాలదు గనుక రేపటినుంచి యీ పత్రిక వెలువడదు. అని లక్నోలో ఇంగ్లీషులో కాంగ్రెసుపక్షమున ప్రకటించబడుతున్న నేషనలుహెరల్డు పత్రిక అధికారులు నేడు ప్రకటించారు. (యు. ప్రె)

బెంగాలు మంత్రులు రాజీనామా నీయవచ్చు

భారతప్రభుత్వంవారి పద్ధతి నామోదించ జాలకపోవుట

కలకత్తా, ఆగస్టు 17:—

కాంగ్రెసు వుద్యమమునుగురించి ఇండియా దొరతనం వారవలంబిస్తున్న పద్ధతి సరిగాలేదని బెంగాలు మంత్రులున్ను వీరి పార్టీలవారున్నూ కూడా స్పష్టంగా తెలుపుతున్నారు. పరిస్థితులు వెంటనే మారకపోతే మంత్రులలో కొందరు త్వరలోనే రాజీనామాల నిస్తారని రూఢిగా తెలిసింది. తాము రాజీనామాల నిస్తామని డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీ, సంతోషకుమార బాసు, ప్రమథనాథ బెనర్జీగార్లి దివరకే తెలియజేశారు. మీరుకూడా రాజీనామా వుత్తరము ప్రధానమంత్రి కందజేయవలెనని తమ పార్టీ నాయకుడైన సంషుద్దీను అహమదు గారిని కృషిక ప్రజా పార్టీవా రివాళ కోరారు. ఈ పార్టీసభ నేడు వుదయమున జరిగింది. సభలో యీ రీతిగా పక తీర్మానముచేశారు.

"ఇప్పుడు ఇండియాదొరతనమువా రవలంబిస్తున్న పద్ధతిని యీ పార్టీవారు బలపరచజాలరు. దీనిని కొనసాగించుటలో సంబంధమును కలిగించుకొనుట కీపార్టీవా రంగీకరించజాలరు. నేడు మధ్యాహ్నము 3 గంటలకు జరుగనున్న ప్రొగ్రెసివు కొయలిషను పార్టీసభలో కృషికపార్టీ అగ్రస్థుడు యీ తీర్మానమును చదివి వినిపించవలెను. ప్రొగ్రెసివుపార్టీవారు కూడా ప్రభుత్వమువారి పద్ధతితో సంబంధమును వదులుకోవలెను. బెంగాలు మంత్రులందరుకూడా రాజీనామాల నియ్యవలెనని యీ ఎన్డీ నాయకుడు ప్రొగ్రెసివుపార్టీ సభలో తెలుపవలెను. (అ. ప్రె)

ఇండియాలో జాతీయ ప్రజాప్రభుత్వము

ట్రాన్సువాలులోని భారతీయుల తీర్మానము

జొహన్సుబర్గు, ఆగస్టు 17:—

దక్షిణాఫ్రికాలో ట్రాన్సువాలులోవున్న 2000 మంది భారతీయులు నేడు రాత్రి యిక్కడ సమావేశమైనారు. సభలో యీరీతిగా ఒక తీర్మానము చేయబడెను. "భారతకాంగ్రెసు నాయకులను అరెస్టుచేసినందు కీసభవా రసమ్మతిని తెలుపుతున్నారు. వీరి నందరిని వెంటనే వదలివేయవలెను. ఇండియాలో వెంటనే తాత్కాలికముగా జాతీయ ప్రజాప్రభుత్వము నేర్పరచవలెను. అని మిత్రమండలిదేశాలవారు బ్రిటిషు గవర్నమెంటువారితో నిష్కర్షగా తెలుపవలె నని యీ సభవారు కోరుతున్నారు.

భారతహిందూ మహాసభాధ్యక్షత

సావర్కరుగారికి విజ్ఞప్తులు

బొంబాయి, ఆగస్టు 17:—

బొంబాయి హిందూమహాసభ కార్యదర్శి యీలాగు ప్రకటించారు.

"మీరిప్పుడు భారత హిందూమహాసభాధ్యక్షపదవికి రాజీనామా నియ్యగూడదు అని శ్యామప్రసాద ముఖర్జీ, రాజామహేశ్వరదయాలుగార్లు మొదలైన అనేకమంది నాయకులును రాష్ట్రీయ, మండల, హిందూమహాసభలవారున్ను సావర్కరుగారికి తంతివార్తలు పంపుతున్నారు. (అ. ప్రె.)

స్వర్గీయ మహాదేవదేశాయిగారు

కే. ఎం. మున్షీగారి సంతాపం

బొంబాయి, ఆగస్టు 17:—

మున్షీగారిలాగు చెప్పారు:—మహాదేవ దేశాయిగారు నాకు మిక్కిలి ప్రియతముడైన స్నేహితుడు, పరమసజ్జనుడు, గొప్ప విద్యాధికుడు. దేశాయిగారి మరణంవల్ల గుజరాతుకు గొప్ప నష్టము కలిగింది. భారతమాత ఒక గొప్ప దేశభక్తుని గోలుపోయింది.

నెరంపూరులో విద్యార్థుల పూరేగింపు

బెంగాలులో నెరంపూరులో నేడు అన్ని కళాశాలల్లోవిద్యార్థులున్నూ మహాదేవ దేశాయిగారి మరణమునకు సంతాపమును చెల్లడించుటకోసము కళాశాలలనుంచి బయటకు వచ్చేశారు. తరువాత వీరొక గొప్ప పూరేగింపును జరిపారు. బట్టలమిల్లుల పనివారు కూడా పూరేగింపులో చేరారు.

వర్తక సంఘముల కార్యాలయములను మూయుట

మహాదేవదేశాయిగారి మరణమునకు సంతాపమును తెలుపుటకు నేడు కలకత్తాలో ఇండియను కామర్సు ఛేంబరువారున్ను మార్వారీ కామర్సు ఛేంబరువారున్ను తమ కార్యాలయములను మూసేశారు.

నెరంపూరులో సభలను పూరేగింపులను జరుపగూడదు. 5 గురి కంటె హెచ్చు మంది చేరగూడదు. ఈ వుత్తరవు మతసంబంధములైన పూరేగింపులకు సభలకు వర్తించదు అని జిల్లామేజస్ట్రేటు ప్రకటించాడు. (అ. ప్రె.)

మదనపల్లిలో సానుభూతిసభలు

మదనపల్లి, ఆగస్టు 17:—

మహాదేవదేశాయిగారి మృతికి తమ సానుభూతిని తెలియజేయడానికై మదనపల్లి విద్యార్థులు, ప్రొఫెసర్ యస్. శ్రీనివాసన్ గారి అధ్యక్షతను ఈవేళ ఉదయం కళాశాలవద్ద సమావేశమై ఒక సానుభూతి తీర్మానాన్ని ఆమోదించిరి. శ్రీమతి సుభద్ర శ్రీయుతులు ఎం. వి. కృష్ణమూర్తి ఆర్. సీతారామయ్య, నూతి. రాధాకృష్ణయ్య, వెంకటస్వామి మొదలగువారు మహాదేవ దేశాయిగారి దేశభక్తిని, దేశసేవనుగూర్చి కొనియాడిరి.

స్థానికసాఫికల్ కళాశాల హైస్కూల్లు నేటిదినం సంతాపాన్ని వెలిబుచ్చడానికి మూసివేయబడ్డాయి. పట్టణములో అంగళ్లన్నీ మూసివేసి హర్తాల్ జరిపారు.

స్థానికసాఫికల్ కళాశాల హైస్కూల్ వుపాధ్యాయులు సమావేశమై తమ సంతాపాన్ని కూడా వెలిబుచ్చినారు.

పత్రికారచయితల సంఘము నేటిదినము ఇ. ఎన్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశమై మేటి పత్రికారచయితయైన శ్రీ దేశాయ్‌గారి మృతికి తమ సంతాపాన్ని వెలిబుచ్చిరి. (స్వ. వి.)

బెజవాడలో హర్తాలు

బెజవాడ, ఆగస్టు 16:—

మహాదేవదేశాయిగారి మరణమునకుగాను బెజవాడలో కొట్లు కట్టివేసి హర్తాలుచేసిరి. సాయంత్రం గాంధీపార్కునందు సభజరిపి సానుభూతితీర్మానము చేసిరి.

విద్యార్థులు గొప్పపూరేగింపు చేసి గాంధీపార్కునందు సభ జరిపి నాయకులనిర్బంధమును నిరసించుచూ తీర్మానించిరి. (స్వ వి.)

దక్షిణభారత హిందీప్రచారసభ సంతాపము

మద్రాసు, ఆగస్టు 17.—

మద్రాసు దక్షిణభారత హిందీప్రచార సభ సభ్యులు కార్మికులు సమావేశమై హిందీ ప్రచారమును బలపరచు శ్రీ మహాదేవదేశాయిగారు మరణించినందుకు సంతాపమును వెల్లడించుచు తీర్మానించిరి. సంతాప సూచకముగా సభాకార్యాలయములను మూసివేసిరి.

మధ్యరాష్ట్రములలో సాముదాయికపు జరిమానా

ప్రభుత్వకార్యాలయాల తగులబెట్టినదాని ఫలితం

మాజిస్ట్రేటు సర్కిలుఇన్‌స్పెక్టరు హత్య

నాగపూరు, ఆగస్టు 17:—

నాగపూరుజిల్లా యందలి రామటెక్ ప్రాంతవాసులపై రాష్ట్రీయప్రభుత్వమువారు 30 వేల రూపాయల జరిమానా విధించిరి. ఈప్రాంతమునందు 5 వేలమంది ప్రజలు తహసీల్‌దారు కచ్చేరిని, పోలీసు స్టేషను మున్నగు ప్రభుత్వ భవనములను తగులబెట్టియుండిరి. ఈజరిమానాను వెంటనే వసూలుచేయరని ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

ఇతర ప్రాంతములలో సాముదాయిక జరిమానాలు

ప్రభుత్వప్రకటనలో మరియు ఈక్రింది విధముగా నున్నది.

నాగపూరు జిల్లాయందలి ఉమ్రేడ్ పట్టణవాసులపైనను, చాందాజిల్లాయందలి చిమూరు గ్రామ కాపురస్థులమీదను జరిమానా విధించు విషయము ప్రభుత్వమువారి విచారణక్రింద నున్నది.

అధికారుల హత్యలు

ఆగస్టు 16 తేదీన చిమూరు గ్రామంలో ప్రజలు సబ్ డివిజనలు మేజిస్ట్రేటును, సర్కిల్ ఇనస్పెక్టరును, బహుశః యితర అధికారులను హతమార్చినట్లు యిప్పుడే వార్తలు వచ్చినవి. చిమూరులో అల్లరులు జరుగునని ఊహించి, అధికారు లచ్చటికి పోలీసులను మిలిటరీని పంపిరి. ఈ పోలీసు మిలిటరీ దళము చిమూరు చేర బ్రయత్నించుచుండెను. కాని రోడ్లకడ్డముగా చెట్లు పడియుండెను. ఒకవంతెన నాశమగుటచేత రాకపోకలకు అంతరాయ మేర్పడెను. బలీయమగు పోలీసు, మిలిటరీ దళములిప్పుడు చిమూరు చేరియున్నవి. కాని వీరి చర్యలవిషయమై యింకను వార్తలు రాలేదు.

రాష్ట్ర పరిస్థితులవిషయమై ప్రభుత్వ ప్రకటన

నాగపూరు, ఆగస్టు 17:—

నేడు ఉ. 11 గంటలకు ప్రభుత్వమువారీ క్రింది ప్రకటనము గావించి:—

ఆదివారమునాడు, నిన్నరాత్రి నాగపూరు నగరమునందు స్థితిగతులు శాంతముగా నుండెను. గొప్ప సంఘటనలేమియు జరుగలేదు. కాపలా కాయుచున్న మిలిటరీవారిని కొందరిని తగ్గించిరి. పోలీసువారే దుండగీండ్రను పట్టివేయ మొదలుపెట్టిరి. మిల్లులు రేపు తెరువబడునని తెలియుచున్నది. శనివారంనాడు గవర్నరు తన సలహాదారులతోను, మిలిటరీ అధికారులతోను, స్థానికాధికారులతోను సంప్రదించి, అల్లరులమూలకముగా నేర్పడిన స్థితిగతులను సింహావలోకనము గావించెను. నాగపూరు జిల్లాయందలి సోనేరు, ఉప్రేరులలో జరిగిన అల్లరులు వెంటనే అణచివేయబడెను. సోనేరులో తహసీల్ దారు కచ్చేరిని ప్రవేశింప బ్రయత్నించిన జనసమూహముపై పోలీసులు తుపాకులు కాల్చిరి. ఏప్రదేశములందైనను అల్లరులు జరుగనను భయము కలుగుచో, ఆప్రదేశములకు వెంటనే మోటారులలో వెళ్లుటకు మిలిటరీ సిద్ధముగా నున్నది. మిలిటరీవారట్టి ప్రదేశములకు వెంటనే వెళ్లుచున్నారు. నాగపూరు నుండి పలుపలికి పల్లు రోడ్ల మీద 2, 3 పోలీసు స్టేషనులపై ప్రజలు దాడిగావించిరని తెలిసినది. ఒక సందర్భమున జనసమూహములో కొందరు తుపాకులుపయోగించిరి. ఒక హెడ్ కానిస్టేబిలు, ఒక కానిస్టేబిలు గాయపడిరి. నాగపూరులో 12 తేది నుండి 15 వరకు మిలిటరీవారు 25 సార్లు 47 బార్లు కాల్చిరి. ఈ కాల్పులవలన 30 మంది మరణించిరి. 14 గురు గాయపడిరి. పోలీసులు 13 సార్లు 167 బారులు కాల్చిరి. పోలీసులు అనేక స్థలములలో చర్య గైకొనుటచేత యెంతమంది మరణించిరో, ఎంతమంది గాయపడిరో నిశ్చయముగా తేలలేదు. తెలిసినంతవరకు 2 రు మరణించిరి. 8 మంది గాయపడిరి. చనిపోయినవారిసంఖ్య యింతకంటె చాల యెక్కువగా నుండునని సమ్మతించును. రాష్ట్రమునందలి యితర ప్రదేశములలో, రెండు మూడు జిల్లాలలో స్వల్ప అల్లరులు జరిగెను. ఈ ప్రదేశములలో పెద్ద గానున్న పోస్టాఫీసులనుండి రికార్డులను తీసుకొని జెల్లి తెలుపెట్టిరి. ఒకటి రెండు పోలీసు స్టేషనులపై జనసమూహము దాడిచేసిరి. తుపాకులు కాల్చి ఈ జనసమూహమును అధికారులు చెదరగొట్టిరి.

బర్డ్వానులో లాఠీచార్జి

—(:)—

పికెటింగు ఫలితము

ఇతరప్రదేశముల స్థితిగతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

దేశమునందలి వివిధప్రాంతములలో అల్లరులు తగ్గి, స్థితిగతులు కుదుటబడుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి.

కలకత్తాలో స్వల్పసంఘటనలు జరిగినను స్థితిగతులు 'కంట్రోలు' లోనికి వచ్చినవి.

ఢిల్లీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

కర్ఫ్యూ ఉత్తరువును యింకా రెండు రోజులవరకు అనగా బుధవారమువరకు వర్తింపజేయుచు అధికారులు ప్రకటనగావించిరి.

5 గురికంటె యెక్కువమంది ఒకచోట సమావేశము కాగూడదనియు, ఊరేగింపులు చేయరాదనియు తెల్పు ఉత్తరువు యింకా మూడురోజులవరకు, అనగా గురువారమువరకు అమలులోనుండునని అధికారులు ప్రకటించిరి.

కలకత్తా

కలకత్తా, ఆగస్టు 17:—

మధ్యాహ్నము నుండియు, నగరమునందలి వివిధప్రాంతములలో అల్లరిమూకలు వీధులలో నడుపబడుచున్నారు. బాగ్ బజారుప్రాంతములో దుండగీండ్రు కొన్ని టెలిఫోనుతీగెలను తెంపినట్లు తెలియుచున్నది. కలకత్తా దక్షిణ ప్రాంతమగు బెహాలాలో, మూకలు ఒక ట్రాముకారుకు నిప్పంటించిరి. కారు విశేషముగా చెడిపోయెను.

బర్డ్వాన్‌లో లాఠీచార్జి

బర్డ్వాన్, ఆగస్టు 17:—

కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు అసమ్మతి దెబ్బటకుగాను జనసమూహములు నగరమునందలి వివిధభాగములలోను ప్రదర్శనములు గావించుచున్నారు.

ఉదయం 9గం॥ వేళ ప్రజలు చిన్నచిన్న ఊరేగింపులతో వచ్చి కోర్టు ఆవరణముపద్ద చేరి కోర్టు గేట్లవద్ద పికెటింగు ప్రారంభించిరి. న్యాయాధికార్లను, న్యాయవాదులను లోపలికి వెళ్లకుండ వారు అడ్డపెట్టిరి. పోలీసు సూపరింటెండెంటు కారును అడ్డగించినందులకు 5 గురిని అరెస్టుచేసిరి. తరువాత ప్రజలు జిల్లాజడ్జికారును ముట్టడించి వెళ్లిపొమ్మని పోలీసు లెంత చెప్పినను వినక పోలీసులపై రాళ్లు, ఇటుకముక్కలురువ్విరి. అంతట పోలీసులు లాఠీఛార్జి చేసి ప్రజలను చెదరగొట్టిరి. డి. ఎస్. పి. కిని, ఏ. ఆర్. పి. కంట్రోలరు, ఇంకాయితరపోలీసుఆఫీసర్లకు స్వల్పగాయములు తగిలెను. రాళ్లవల్ల ఒక పోలీసుకు బలమగు గాయములు తగిలెను. జిల్లాజడ్జికి గాయములు తగులలేదు గాని ఆయన కారు విశేషముగా చెడిపోయెను.

జనసమూహములు ఒక పోలీసు లపొగాతీసుకొని వెళ్లి తగులబెట్టిరి. ప్రజలు వీధులలో తిరుగుచున్నారు. పోలీసులు, గూడ హుషారుగా కాపలా కాయుచున్నారు.

శ్రీ మహాదేవదేశాయి మరణమునకుగాను పట్టణములో హరితాళము జరుగుచున్నది. జిల్లా బోర్డు, తాలూకా బోర్డు కార్యాలయములు మూతబడియున్నవి. విద్యార్థులలో చాలభాగము పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లుటలేదు. అల్లరులు జరుగునను భయముచే మునిసిపల్ ఆఫీసుమగూడ మూసివేసిరి.

హుబ్లీలో పోలీసుకాల్పులు

హుబ్లీ, ఆగస్టు 15:—

నేటి సాయంకాలము 7-30కు (శనివారము) పోలీసులు తుపాకులు కాల్పుటకు కొద్దిసేపటికి పూర్వము ఒక పెద్ద జనసమూహము పోలీసుస్టేషనుపై దాడిచేసి, తుపాకులు కాల్చి ఈ జనసమూహమును అధికారులు చెదరగొట్టిరి. కొల్పగా 8 మంది గాయపడిరి. వీరిలో 2 కి బలమగు గాయములు తగిలెను.

పోలీసులు ఒక ఊరేగింపు నాపగా ప్రజలు అల్లరిచేసిరనియు, అందుపై పోలీసులు కాల్చిరనియు తెలియుచున్నది.

అలహాబాదులో పోలీసు కాల్పులు

అలహాబాదు, ఆగస్టు 17:—

అక్కడక్కడ అల్లరులు జరుగుటచేత నగరమునందలి కోట్ గంజి ప్రాంతములో తుపాకులు కాల్చవలసివచ్చెను. ఎంతమందికి గాయములు తగిలెనో యింకా సరిగా తెలియదు.

కర్ఫ్యూ ఉత్తరువు రాత్రి 8 నుండి ఉ. 5 వరకు వర్తించును

అలహాబాదు, ఆగస్టు 17.—

అలహాబాదు పట్టణములో అల్లరులు తగ్గుటచేత కర్ఫ్యూ ఉత్తరువు వర్తించు కాలమును అధికారులు తగ్గించిరి. అనగా యిప్పుడు రాత్రి 8 గంటలనుండి ఉదయము 5 గంటలవరకు కర్ఫ్యూఉత్తరువు అమలులో నుండును

చర్చిల్-స్టాలిన్ సమావేశము

జర్మనీ విధ్వంసమునకై యోచన

చర్చాఫలితాలు అధినివేశాలకు తెలియజేయబడెను

మాస్కో, ఆగస్టు 17:—

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు రష్యా పోయి బుధవారమునుండి శనివారమువరకు చర్చలు సాగించిరి.

వేవెల్‌గారు హాజరు

సర్ ఆర్చిబాల్డు వేవెల్‌గారు సర్ ఆలన్ బ్రూక్, అలెగ్జాండరు కొడాగనుగార్లును రష్యా తరఫున మాలటావ్ వారాషిలాల్‌గార్లును గూడ చర్చలలో పాల్గొనిరి.

బ్రిటిషు ప్రకటన

లండను, ఆగస్టు 17:—

చర్చిలు స్టాలిను సమావేశమును గూర్చి బ్రిటిషు ప్రకటన:—

"జర్మనీని జర్మనీకి సహాయముగా నున్న దేశములను నాశనము చేయుటకు సంబంధించిన కొన్ని నిర్ణయములు జరిగినవి. న్యాయస్థాన యీ స్వాతంత్ర్యసమరమును, హిట్లరు తత్వమును, దానిని పోలియున్న ఇతర నిరంకుశతత్వములను అణగారు వరకు యావచ్ఛక్తితో సాగించుటకు కృతనిశ్చయములై యున్నాము. రష్యా బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములమధ్య స్నేహము ఈ సమావేశము ద్వారా దృఢపరుపబడినది."

సమావేశ నిర్ణయములను, స్టాలినుగారితో జరిగిన సంభాషణల వివరములను, బ్రిటను అధినివేశదేశముల ప్రధానులకు తెలియజేసినది.

మాస్కో, ఆగస్టు 17:—

రష్యాపదలునపుడు చర్చిలుగారు స్టాలినుగారికి పంపిన సందేశము:— "మా ఆతిథ్యమునకు కృతజ్ఞుడను. మన సంభాషణలు ఫలప్రదమైనవి. రష్యాలో నా కార్యము సఫలమైనది. మన కలయిక మిత్రమండలి విజయమునకు సాధనభూతమగును."

మధ్యప్రాచ్యములో చర్చిలు

లండను, ఆగస్టు 17:—

రష్యాకు పోకముందు మధ్యప్రాచ్యములో దిగి చర్చిలుగారు దక్షిణాఫ్రికా ప్రధానియగు స్మట్సుగారితో మాట్లాడి ఈజిప్టు పరిస్థితులను విశదముగా తెలిసికొనిరి.

ఈజిప్టులో యుద్ధం

—(*)—

ఆఫ్రికా కోస్తావద్ద శత్రునావలపై బ్రిటిష్ విమానదాడి

కైరో, ఆగస్టు 17:—

నిన్నటిదినం యీజిప్టులో బ్రిటిష్‌విమానములు ఎక్కువ చురుకుగా విమానదాడి జరిపెను. శత్రువుల ఫైటరువిమానాలు కూడా చాలా చురుకుగా పనిచేసి బ్రిటిష్ బాంబు విమానాలతో పోరాడెను.

ఆఫ్రికా కోస్తావద్ద నున్న శత్రునావలమీద బ్రిటిష్‌విమానాలు చాలా జయప్రదంగా బాంబులు వేసెను.

శనివారం రాత్రి బ్రిటిషు గస్తీసేనలు ముందుకుపోయి, ఉత్తర రంగంలోను, మధ్య రంగంలోను ఉన్నటువంటి శత్రుస్థావరములపై దండెత్తెను. నిన్న మెట్టపటాలములు గస్సరముగా ఫిరంగులను కాల్చుచనే ఆయెను.

రాయలసీమ

ఆర్థికాభివృద్ధి

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ప్రథమకర్తవ్యముగా నుండును

రాయలసీమవారికి సర్ విజయాగారి హామీ

(స్వకీయవిలేఖరి)

బెల్లారి, ఆగస్టు 16:—

ఆంధ్రరాష్ట్రములో రాయలసీమకు కలుగగల స్థానము విషయమై రాయలసీమ నాయకులు చెప్పినదానినంతయు ఆంధ్ర మహాసభాధ్యక్షులగు సర్ విజయాగారు సావధానముగా విని ఇప్పుడు ఆర్థికముగా వెనుకబడియున్న రాయలసీమకు ఆర్థికాభివృద్ధి కలిగించుటని క్రొత్తగా నేర్పడు ఆంధ్ర రాష్ట్రముయొక్క ప్రథమ కర్తవ్యముగా నుండునని హామీయిచ్చిరి.

రాయలసీమవారి అనుమానములు

నూతన ఆంధ్ర రాష్ట్రములో తమకు ఉచితమగుస్థానము లభింపదని సంశయాత్ములుగా నున్న రాయలసీమ వాసుల పక్షమున స్థానికన్యాయవాది ప్రముఖుడగు కె. నరసింహశాస్త్రిగారు మాటలాడుచు కేంద్రమహాసభాధ్యక్షుడగు శ్రీతిమ్మప్పగారు మాట్లాడుచు, రాయలసీమ ఉత్తరసర్కారులతో సేకమగునో తనకు అపరిమితమైన సంతోషము కలుగునని చెప్పెను. ప్రస్తుతము రాయలసీమ ఆర్థికముగా చాల హీనస్థితియం దున్నదనియు, రాయలసీమయందు గొప్ప పరిశ్రమలను నెలకొల్పి, రాయలసీమను ఆర్థికముగా నభివృద్ధిపరుచుటకై ఉత్తర సర్కారులవారు పూనుకొనవలెననియు, ఆయన చెప్పెను. రాయలసీమలో మంచినూలుపడుకుమిల్లు నేర్పరుచుట ఉపయుక్తముగా నుండునని ఆయన చెప్పెను. రాయలసీమ యువజనులపక్షమున శ్రీ ఎస్. రాజగోపాలచెట్టిగారు మాటలాడుచు, రాయలసీమకును, ఉత్తర సర్కారులకును ఐకమత్య మేర్పరుచుటకు సర్ విజయాగారు కైకొనుచున్న శ్రద్ధ కెంతయు సంతసము పలికిరి. కాశీవాస్తవ్యులగు శ్రీ విజయాగారికి స్థానికాభిమానము లేమియు లేవనియు, దురదృష్టవశమున రాయలసీమ వారిని, ఉత్తరసర్కారులవారికి నేర్పడిన విభేదములను తొలగించుటకు సర్ విజయాగారు తగినవాడనియు శ్రీ చెట్టిగారు చెప్పిరి. సర్ విజయాగారి ననుసరించుటకు రాయలసీమ యువకులు సిద్ధముగానుండిరని ఆయన చెప్పెను.

సర్ విజయాగారి హామీ

సర్ విజయాగారు ప్రత్యుత్తర మొసంగుచు, రాయలసీమపైన కు చాల అభిమానము కలదని చెప్పిరి. ఇప్పుడు నెలకొలిపియున్న రాయలసీమ ఆర్థికాభివృద్ధి భవిష్యదాంధ్రరాష్ట్రముయొక్క ప్రథమ కర్తవ్యముగా నుండునని సర్ విజయాగారు ప్రకటించిరి.

మద్రాసు బీడిపనివారల తీర్మానం

మద్రాసు, ఆగస్టు 17:—

పట్నంలోని బీడిపనివారలు మద్రాసు టొబాకో వర్కర్ల యూనియను యాజమాన్యాన నిన్న రామలింగంగారి అధ్యక్షతను సమావేశమై జాతీయ నాయకుల అరెస్టుకు అసమ్మతి తెలుపుచు వారిని వెంటనే విడుదలజేయవలె నని కోరిరి. క. మురుగేశన్, రామచంద్రన్ మున్నగువారు వర్కర్లకు కఅవు అలసన్సు వెంటనే చేయవలసిన అవసరమునుగురించి వుపన్యసించిరి.

మద్రాసు

ఆర్థికాభివృద్ధి

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ప్రథమకర్తవ్యముగా నుండును

రాయలసీమవారికి సర్ విజయాగారి హామీ

(స్వకీయవిలేఖరి)

బెల్లారి, ఆగస్టు 16:—

ఆంధ్రరాష్ట్రములో రాయలసీమకు కలుగగల స్థానము విషయమై రాయలసీమ నాయకులు చెప్పినదానినంతయు ఆంధ్ర మహాసభాధ్యక్షులగు సర్ విజయాగారు సావధానముగా విని ఇప్పుడు ఆర్థికముగా వెనుకబడియున్న రాయలసీమకు ఆర్థికాభివృద్ధి కలిగించుటని క్రొత్తగా నేర్పడు ఆంధ్ర రాష్ట్రముయొక్క ప్రథమ కర్తవ్యముగా నుండునని హామీయిచ్చిరి.

రాయలసీమవారి అనుమానములు

నూతన ఆంధ్ర రాష్ట్రములో తమకు ఉచితమగుస్థానము లభింపదని సంశయాత్ములుగా నున్న రాయలసీమ వాసుల పక్షమున స్థానికన్యాయవాది ప్రముఖుడగు కె. నరసింహశాస్త్రిగారు మాటలాడుచు అత్యవసరమగు తుంగభద్ర ప్రాజెక్టును కొనసాగింప రేమోనని యు, ఇతరవిషయములలోగూడ రాయలసీమను తక్కువగా చూతురేమోననియు సంశయము వెలిబుచ్చిరి.

బళ్ళారి ఆంధ్రమహాసభాధ్యక్షుడగు శ్రీతిమ్మప్పగారు మాట్లాడుచు, రాయలసీమ ఉత్తరసర్కారులతో సేకమగునో తనకు అపరిమితమైన సంతోషము కలుగునని చెప్పెను. ప్రస్తుతము రాయలసీమ ఆర్థికముగా చాల హీనస్థితియం దున్నదనియు, రాయలసీమయందు గొప్ప పరిశ్రమలను నెలకొల్పి, రాయలసీమను ఆర్థికముగా నభివృద్ధిపరుచుటకై ఉత్తర సర్కారులవారు పూనుకొనవలెననియు, ఆయన చెప్పెను. రాయలసీమలో మంచినూలుపడుకుమిల్లు నేర్పరుచుట ఉపయుక్తముగా నుండునని ఆయన చెప్పెను. రాయలసీమ యువజనులపక్షమున శ్రీ ఎస్. రాజగోపాలచెట్టిగారు మాటలాడుచు, రాయలసీమకును, ఉత్తర సర్కారులకును ఐకమత్య మేర్పరుచుటకు సర్ విజయాగారు కైకొనుచున్న శ్రద్ధ కెంతయు సంతసము పలికిరి. కాశీవాస్తవ్యులగు శ్రీ విజయాగారికి స్థానికాభిమానము లేమియు లేవనియు, దురదృష్టవశమున రాయలసీమ వారిని, ఉత్తరసర్కారులవారికి నేర్పడిన విభేదములను తొలగించుటకు సర్ విజయాగారు తగినవాడనియు శ్రీ చెట్టిగారు చెప్పిరి. సర్ విజయాగారి ననుసరించుటకు రాయలసీమ యువకులు సిద్ధముగానుండిరని ఆయన చెప్పెను.

సర్ విజయాగారి హామీ

సర్ విజయాగారు ప్రత్యుత్తర మొసంగుచు, రాయలసీమపైన కు చాల అభిమానము కలదని చెప్పిరి. ఇప్పుడు నెలకొలిపియున్న రాయలసీమ ఆర్థికాభివృద్ధి భవిష్యదాంధ్రరాష్ట్రముయొక్క ప్రథమ కర్తవ్యముగా నుండునని సర్ విజయాగారు ప్రకటించిరి.

మద్రాసు బీడిపనివారల తీర్మానం

మద్రాసు, ఆగస్టు 17:—

పట్నంలోని బీడిపనివారలు మద్రాసు టొబాకో వర్కర్ల యూనియను యాజమాన్యాన నిన్న రామలింగంగారి అధ్యక్షతను సమావేశమై జాతీయ నాయకుల అరెస్టుకు అసమ్మతి తెలుపుచు వారిని వెంటనే విడుదలజేయవలె నని కోరిరి. క. మురుగేశన్, రామచంద్రన్ మున్నగువారు వర్కర్లకు కఅవు అలసన్సు వెంటనే చేయవలసిన అవసరమునుగురించి వుపన్యసించిరి.

NOTICE

INDIAN POSTS AND TELEGRAPHS Dept.

A COMPETITIVE EXAMINATION for recruitment to the services of telegraphists, clerks, sorters and telephone operators of the Indian Posts and Telegraphs Department in the Madras Postal Circle will be held at various centres in the Madras Circle on Saturday the 21st November 1942.

2. Applicants must not be less than 19 years and not more than 21 years of age on the date of the examination, i.e., the date of birth should be between the 22nd November 1921 and the 21st November 1923.

3. The minimum general educational qualification required for admission to the examination is a pass in the Matriculation or equivalent examination. Candidates who are qualified for admission to the clerical services under the Madras Government will also be admitted.

4. Candidates for appointment as telegraphists and clerks in the office of the Postmaster-General, Dead Letter Office, Telegraph Offices, Telegraph Engineering Offices and the General Post Office group, Madras, should be domiciled in the Madras Postal Circle. For appointment as clerks in other Post offices, the Circle has been divided into six units of domicile each unit comprising of several Districts and also Indian States. The details of these domicile Units and the District or Districts or States which are included in each unit will be furnished along with the application form. The candidates should conform to these domicile regulations. Candidates for appointment as Telephone Operators, R. M. S. Sorters and Clerks should be domiciled in the Revenue District or Districts or the Indian State or States in which the recruiting unit is located. Anglo-Indian candidates are exempted from domicile conditions and are eligible for appointment throughout India irrespective of the place of their domicile. Sons, Daughters, and dependants of permanent departmental employees are also exempted from this condition for appointment in the particular unit where the employee is serving or last served.

5. No exemption from the conditions prescribed in paras 2 to 4 is admissible, in any circumstances.

6. Some vacancies are reserved for the Minority Communities as approximately particularised below:—

In the cadre of Telegraphists.	Anglo-Indians and Domiciled Europeans 13 Muslims 3 Other minority communities including Indian Christians 1
In Other Cadres	Muslims 23 Other Minority communities including Anglo-Indians, Domiciled Europeans and Indian Christians 20

7. All the vacancies announced are temporary for the duration of the War and the claims of the selected officials for permanent appointment in the department will be considered after the War along with candidates with War Service.

8. Other particulars and printed forms of application and the Recruitment Rules will be forwarded on receipt of a fee of Re. 1 which should be sent by crossed Indian Postal Order payable to the Postmaster-General Madras at the Mount Road Post office. Applications in the prescribed form only will be considered and they must be received in the office of the undersigned by the 25th September 1942 at the latest. Applications received after that date will be ignored.

9. Applicants should superscribe covers containing their applications with the words "Application for Appointment."

10. Applications should be addressed to the Postmaster-General, Madras.

POSTMASTER GENERAL,
MADRAS CIRCLE.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ శు॥ అష్టమి
1942 సం॥ ఆగస్టు 19 బుధవారం
బు॥ అ రా 1-13 విశా సా 4-4 వర్జ్యం రా 7-50 మొ 9-20 కు.
శు॥ నవమి ఆగస్టు 20 గురువారం
సు॥ న రా 10-55 అనూ ప 2-37 వర్జ్యం రా 7-52 మొ 9-22 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ ఆగస్టు 18 తేది
మంగళవారము

పత్రికా నిర్బంధము

పత్రికలలో ప్రచురింపదగువార్తలగురించియు విమర్శలగురించియు ప్రభుత్వమువారి టీవల ప్రకటించిన నిబంధనల విపరీత స్వభావమును గురించి కొలదిదినములక్రిందటనే మేము విమర్శించి యుంటిమి. ఇంత త్వరలో మరల నీ విషయమై హెచ్చరింపవలసివచ్చునని మేము తలంచియుండలేదు. కాని, పై నిబంధనల నాధారపరచుకొని అధికారులు దినదినమును జారీచేయుచున్న ఉప-నిబంధనల వలనను తత్తుల్యములగు సూచనల వలనను న్యాయమగు పత్రికానిర్వహణము రానురాను మరింత అసాధ్యముగ నొనర్పబడుచున్నది. వార్తాప్రచురణమందును విమర్శలయందును గూడ అధికారవర్గమునకు ప్రచారాంగముగ నుపకరించుట కంగీకరించిననే తప్ప, పత్రికలు పనిచేయుటకెట్టి అవకాశమును లేకుండ చేయబడుచున్నది. దేశమునందు జరుగుచున్న అనేక సంఘటనలనుగురించి నిజమును పూర్తిగ దెలిసియు, అధికారులకు రుచింపనంత మాత్రమున వానిని అణచివేయుటకు బాధ్యతగల పత్రిక లెవ్వియు అంగీకరింపజాలవు. ఇట్టి పరిస్థితులలో, పత్రికానిర్వాహకులలో చాలమంది, తమ పత్రికల సాగించుటకంటె, మానుకొనుటయే ఉత్తమము గాదాయను విషయము నాలోచించుకొనవలసివచ్చుచున్నది.

ఈ విషయమున ప్రభుత్వమువారి చర్యలు, ఒకతప్పు నొనర్చి దాని ఫలితములనుండి తప్పించుకొను ఆతురతలో "ఏమియు దెలియక" ప్రవర్తించుచు మరింత రొంపిలోనికి దిగిపోవుచున్న వ్యక్తియొక్క చర్యలవలె నున్నవి. మిత్రమండలికి సంగ్రామమున సకల సహాయముల గావించెదమని వాగ్దాన మొనర్చుచున్న భారత జాతీయనాయకులను, నిర్బంధవిధానమునకు గురిచేసినది. మిత్రమండలికి బ్రిటిషుప్రభుత్వము తీవ్రమగు సహాయమును గావించుటకుగాను, తమ స్వాతంత్ర్యమును తమకు తక్షణమే తిరిగి వెంటనే ఇవ్వవలెనని కోరుటకంటె భారత జాతీయ నాయకులొనర్చిన మహాపరాధ మెద్దియు కనుపింపదు. తన రాయబారములు విఫలమగుచో ఆరంభించెదనని—గాంధిమహాత్ముడు దెలిపిన సత్యాగ్రహోద్యమము గూడ ఇంకను ప్రారంభింపబడలేదు. అంతకుపూర్వమే మహాత్ముడును, కాంగ్రెసు నాయకులును గూడ కారాగారములకు చేర్చబడిరి. అధికారవర్గమువా రట్టిచర్యలకు గడంగనియెడల దేశమునం దన్ని ప్రాంతములందును ఇపు డిట్టి అల్లకల్లోలములు వ్యాపించి యుండెడివి కావు. అందుచే, ఈ వ్యవహార పరిస్థితుల కన్నిటికిని, ప్రస్తుత ప్రభుత్వ నిర్వాహకుల బాధ్యతావిరహిత మగు పద్ధతులే కారణమనినచో తప్పుగాదు. దీనివలన ఆంగ్ల-భారత దేశముల ప్రజలలో రగులుచున్న పరస్పరద్వేషము కొన్నితరముల వరకును నిలిచియుండుటనిశ్చయము. సంగ్రామ నిర్వహణమునకు భారత ప్రజాబాహుళ్యము యొక్క సహకారమును సంపాదించుటకుగాను ఇపు డీ నిర్బంధవిధానము సాగింపవలసివచ్చెనని బ్రిటిషు అధికారులు దెలుపుచుండిరి. కాని నిజముగ నాలోచించుచో, ప్రభుత్వ నిర్బంధ విధానమువలన, మిత్రమండలి యెడల అభిమానము హెచ్చుటకు ఇది సాధకము కాదు. పీనికి దోడు, పత్రికలను గూడ పలువిధము లగు నిర్బంధములకు గురిచేసి, అధికారులు సాధించగల కార్య మెద్దియో దెలియకున్నది.

దేశమున జరుగుచున్న వార్తలను, ప్రజాభిప్రాయప్రకటనను గూడ ఇపుడు అణచివేయుటవలన, దేశపరిస్థితులు మరింతవిషమమగుట తప్ప, బ్రిటిషు ప్రభుత్వమునకు గలుగు ప్రయోజన మేమి? నిర్బంధచర్యలచే ప్రజలలో వ్యాపించుచున్న రోషాతిరేకము తగ్గునా? భారతప్రజాబాహుళ్యమున వ్యాపించుచున్న స్వాతంత్ర్యవాంఛ నీ విధముగ నరికట్టగలరా? బ్రిటిషు ప్రభుత్వము పైనను, మిత్రరాజ్యములపైనను, అభిమాన మధికమగునా? అట్టి ఫలితములు గావలసిన యెడల, అధికారులు, ప్రజాభిమానమును ఆకర్షించు ఇతరపద్ధతుల నవలంబింపవలెను. భారతజాతీయనాయకుల వదలిపెట్టి వారితో రాయబారములు సాగింపవలెను. అంతియగాని పత్రికలపై నిర్బంధ నియమములను శతసహస్రసంఖ్యాకములుగ గుప్పించి కదలకుండ కట్టి పడవేయుటవలన గాదు. ఈ నిర్బంధములతో పత్రికల నిర్వహించుటకంటె, పూర్తిగ ఆపివేసుకొనుటయే ఉత్తమ మని వంగరాష్ట్రమునందలి జాతీయవార్తాపత్రికలు నిశ్చయించుకొనినవి. ప్రభుత్వమువారు వెంటనే తమ నిబంధనలను సవరించుకొననియెడల మిగిలిన ప్రాంతములయందలి పత్రికలు గూడ ఆవిధముగనే ప్రచురణమును కట్టిపెట్టుకొనుట తప్పనిసరి గావచ్చును. ఇట్టి స్థితిలో కొన్నిపత్రిక లింతవరకును అట్టి పద్ధతి నవలంబింపకుండుట అధికారులు జారీచేయుచున్న నిబంధనలు దుస్సహములుగా దను భావముచే గాదు. అధికారులు త్వరలోనే తమ పొరబాటును గమనించి సవరించుకొనెదరను ఆశయే అందులకు కారణము.

కల్కా, సిమ్లా సెక్షను

రైలుబళ్ల రాకపోకలు

ఎన్. డబ్ల్యు. ఆర్, డివిజనలు సూపరింటెండెంటు ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 17:—

ఈ ప్రకటనలో యీలాగు నుంది:—

"నేడు వుదయము నుంచిన్నీ కల్కా" సిమ్లా సెక్షనులలో ప్రయాణికుల రైలుబళ్లు సరిగా నడుస్తున్నాయి. జల్లీకిన్నీసోన్వారా కున్న మధ్య 15/25 మైలువద్ద ప్రయాణికులను వారి సామానులను ఒక ట్రెయినులో నుంచి మరియొక ట్రెయినులోకి మారుస్తారు.

(అ. ప్రే.)

భీమవరంలో కాల్పులు

రెవిన్యూ డివిజను ఆఫీసు ముట్టడి ఫలితము

ఐదుగురి మరణం

మద్రాసు, ఆగస్టు 18:—

చెన్న రాష్ట్రములో పరిస్థితులు అల్లకల్లోలముగానే యున్నవి. చాలాచోట్లనుండి ప్రభుత్వముల కార్యాలయములను ప్రజలు ఎరుగొన్నట్లును, కొన్నిచోట్ల వాటిని తగులబెట్టినట్లు వార్తలు వచ్చినవి.

భీమవరంలో కాల్పులు

పశ్చిమగోదావరిజిల్లా భీమవరం గ్రామంలో ప్రజలు పోలీసుస్టేషను పోలీసులైనను ఎదుర్కొనిరి. రెవిన్యూడివిజను ఆఫీసు కార్డు రూయుసుకూడ ముట్టడించిరి. పోలీసులు కాల్పులు కాల్పవలసివచ్చెను. అయిదుగురు మరణించినట్లును తెలుస్తున్నది.

దేవకోటలో కాల్పులు

దేవకోటలో ప్రజలు సబ్‌జడ్జి, జిల్లా మునసబు కోర్టులను ముట్టడించిరి. పోలీసులు కాల్పులు కాల్చినను చెదరిపోలేదు. ఇంతలో జిల్లా మేజిస్ట్రేటు డి. ఎస్. పి. యు సాయుధ పైకులతో వచ్చి తుపాకులు ప్రేల్చిరి. జెబ్బలు తిన్న వారి సంఖ్య సరిగా తెలియదు. అయినా 6 శవములు తీయబడెను. ముగ్గురు గాయపడినట్లు తెలియుచున్నది కోర్టులు రెండు పూర్తిగా తగులబడిపోయెను.

మధురలో కల్లుదుకాణములకు నిప్పు

మధురజిల్లా పెరియకుళం గ్రామంలో రెండు కల్లుదుకాణములకునిప్పు పెట్టినట్లును, పోస్టాఫీసును ముట్టడించి డబ్బు లూటీచేసినట్లు కోర్టులపై రాళ్లు రువ్వినట్లు వార్తలు వచ్చినవి.

కోయంబత్తూరులో అన్ని మిల్లుల వారు పనిలోచేరిరి. తంజావూరుజిల్లాలో విశేషములేవు.

చాల ప్రదేశములందు విద్యార్థుల ప్రదర్శనములు జరిగినవి.

గుంటూరుజిల్లాలో కొన్ని గ్రామాలలో లూటీ ప్రయత్నములు జరిగినవి.

గుడ్సు బండ్లు పట్టాలు తొలగుట

మద్రాసు, ఆగస్టు 18:—

యం. యస్. యం. రైల్వే గుంతకల్లు హుబ్లీ సెక్షనులోను హుబ్లీ పూనా సెక్షనులోను రెండు గుడ్సుబండ్లు 16 వ తేదీని పట్టాలు తొలగినట్లు వార్తవచ్చినది. గుంతకల్లు-హుబ్లీ సెక్షనులో ఇంజను 23 వాగన్లు పట్టాలు తప్పెను.

రహదారీబాటకు చాలానష్టం కలిగినది.

ఈరోడు కరూరు స్టేషన్లమధ్య దక్షిణ ఇండియా రైల్వే ఈరోడు తిరుచినాపల్లి సెక్షనులో నిన్న నొకపాసెంజరు ట్రెయిను బండి పట్టారప్పికట్లు వార్తవచ్చినది.

రైళ్ల రాకపోకలు

గుంతకల్లు మద్దికరై స్టేషన్ల మధ్య గుడ్సు బండ్లు పట్టాలు తొలగి పడిపోయి నందువల్ల గల్గిన ఆటంకము తొలగింపబడి రైలు యథాప్రకారము నడుచుచున్నవి.

బిట్రగుంట-జెజవాడ సెక్షనులలో రైళ్లు పగలే నడుచుచున్నవి. మీటరుగాజి సెక్షన్లలో చాలచోట్ల రాత్రిళ్లు రైళ్లనునడుపుటను యం. యస్. యం. రైల్వే అధికారులు మానివేసిరి.

నిన్న ఉదయం రావలసిన కలకత్తా మెయిలు 9 గంటల ఆలస్యంగా మద్రాసు చేరినది. బొంబయిమెయిలు నిన్న ఉదయం రావలసినది జి. ఐ. పి. రైల్వేలో ఆలస్యం అవటంచేత సాయంత్రంచేరెను.

రైలుబండ్లు యథాప్రకారం వెళ్లుతున్నవి

మదరాసు, ఆగస్టు 18:—

యం. యస్. యం. రైల్వేలో పరిస్థితులు కొంత బాగుపడినవి. రైలుబండ్లు యథాప్రకారం వెళ్లుతున్నవి. కలకత్తా మెయిలు, పూరీ ప్యాసింజరు బండ్లు ఈదినం సాయంత్రం బయల్దేరి బిట్రగుంట దాకా వెళ్లి అక్కడనుండి వుదయమున ప్రయాణం సాగించును.

బొంబాయి మెయిలు, గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసు, కలకత్తా మెయిలు యీవాళ సాయంత్రం 5 గంటలకుపైగా చెన్నపురికి రాగలవని ఎంచబడుచున్నది.

తిరుప్పూరు ఆవల యస్. ఐ. రైల్వేలో యిప్పుడు సేరుగా బండ్లునడుస్తున్నవి. వెనకూ చెన్నపురి నుండి మలబారు, మేటుపాళెం, నీలగిరి ఎక్స్‌ప్రెసులు మాడును ఒకే బండిగా రాత్రి 8-15 గంటలకు మదరాసు నుండి బయల్దేరి ఈరోడుకు వెళ్లి అక్కడ నుండి రెండుబండ్లుగ మలబారు మెట్టుబాళెములకు వెళ్లును.

బెంగుళూరు కాల్పులు

మైసూరుప్రభుత్వ వక్కటన

బెంగుళూరు, ఆగస్టు 17:—

నిన్న సాయంత్రము బెంగుళూరులో జరిగిన కాల్పులవిషయమై మైసూరు ప్రభుత్వమువారి క్రింది ప్రకటన గావించిరి:—

అధికారుల ఉత్తరువుకు వ్యతిరేకముగా మైసూరు స్కూలు ఎసెన్సులోను, కెంపగౌడా రోడ్డుమీదను చాలమంది జనము ఛురి రనియు, ఈ జనమును సమకూయించుటదుర్ఘటనగా నున్నదనియు, జిల్లా మేజిస్ట్రేటు వచ్చుటవసరమనియు నిన్న సాయంత్రము పోలీసు ప్రధానకార్యాలయమునకు వర్తమానము వచ్చెను. వెంటనే పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరలు, జిల్లా మేజిస్ట్రేటు, సిటీ మేజిస్ట్రేటు అచ్చటికి వెళ్లిరి. వందలకొలది రాళ్లను ప్రజలు పోలీసులపై రువ్వుచున్నట్లు వారు కనుగొనిరి. ఆప్రదేశమంతయు రాళ్లమయముగా నుండెను. పీటీ సూపరింటెండెంటుకు, పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటుకు, జిల్లా ఆఫీసర్లకు గాయములు తగిలెను.

లాఠీ ఛార్జి

ఎన్నిసార్లు హెచ్చరించినను ప్రయోజనము లేకపోయెను. కెంపెగౌడా రోడ్డుపై పోలీసులు లాఠీఛార్జి చేసిరి. దాదాపు ½ డజెను మందికి గాయములు తగిలెను. వెంటనే వారిని ఆసుపత్రికి చేర్చిరి. అప్పటికి రాళ్లురువ్వుట తగ్గకపోయెను. పోలీసులు ప్రజలను వెన్నాడిరి. కాని వారు వెనుకకు రావలసినవారైరి. అంతట ఆశ్వికులను పిలిపించిరి. ఈ ఆశ్వికుల మీదగూడ ప్రజలు పెద్ద రాళ్లురువ్విరి. చాలమంది ఆశ్వికులు క్రిందపడిపోయిరి.

కాల్పులు

అంతట ఆత్మరక్షణకై తుపాకులు కాల్పవలసినదని పైనికాధికారి ఉత్తరువుగా వినబడెను. మొత్తము 7 బారులు కాల్చిరి. ఇంతలో తుపాకులు కాల్చు దళములతో సిటీ మేజిస్ట్రేటు వచ్చెను. ఆయన వచ్చినమీదట ఆశ్వికులు వెళ్లిపోయిరి. వెళ్లిపోనియెడల తుపాకులు కాల్చబడునని జిల్లా మేజిస్ట్రేటు తుది హెచ్చరిక గావించెను. జనసమూహము లీ హెచ్చరికను సరకుజేయక, పోలీసువారిమీదికి తోసుకొని రాబ్రయత్నించి రాళ్లురువ్విరి. అంతట తుపాకులు కాల్చిరి. ప్రజలు వెళ్లిపోయిరి. ఎవ్వరు చనిపోలేదుగాని, కొంతమంది గాయపడినట్లు తెలిసినది.

ఎవెన్యూరోడ్డు వద్ద అల్లరి

ఎవెన్యూ రోడ్డువద్దచేరిన జనసమూహము రాళ్లు రువ్వ నారంభించిరి. టేర్ గ్యాసు ఉపయోగించిరి. ఇందువలన ప్రజలు వెళ్లిపోయిరిగాని తిరిగి వచ్చిరి. వస్తువులకు వారు నిప్పంటించిరి. ఒక పోస్టాఫీసును పాడుచేసి, దానికి వారు నిప్పంటించిరి. జిల్లా మేజిస్ట్రేటు చేసిన హెచ్చరిక నిష్ప్రయోజనమయ్యెను. రాళ్ళవల్ల చాలమంది పోలీసు అధికారులకు గాయములు తగిలెను. అప్పటికి చీకటిపడెను. జనము హెచ్చుచుండెను. రాళ్లవర్షము లెగ్గకుండెను. అప్పుడు ఆఖరు హెచ్చరిక చేసి పోలీసులు తుపాకులు కాల్చిరి. కాల్చినతరువాత ప్రజలు వెళ్లిపోయిరి. మంటలను పోలీసులు చల్లార్చిరి. కొన్నినిమిషములైన తరువాత ప్రజలు మరల సమావేశమై రాళ్లు రువ్వ నారంభించిరి. పోలీసులు మూడవసారి కాల్చిరి. ప్రజలు వెళ్లిపోయిరి. మొత్తము పోలీసులు 32 బారులు కాల్చిరి. ఈకాల్పులలో ఒకడు మరణించెననియు, 28 మంది గాయపడిరనియు తెలియుచున్నది. గాయపడినవారిని ఆంబ్యులెన్సులలో ఆసుపత్రికి చేర్చిరి. మిలిటరీవారిలో 27 మందికి గాయములు తగిలెను. వీరిలో 4 మందికి బలీయమగు గాయములు తగిలెను. తమ విగులు నిర్వర్తించుచుండిన పోలీసు అధికారుల కందరికిని, చాలమంది పోలీసులకును గాయములు తగిలెను.

తుట్టతుదకు జనసమూహములో కొందరు చిక్కిపోట పోలీసు స్టేషనుపై బడ బ్రయత్నించిరి కాని, ఈ సంగతి తెలిసి పోలీసు అధికారులు బలీయమగు పోలీసుదళమును నచ్చటికి పంపగా ప్రజలు వెళ్లిపోయిరి. (అ. ప్రే.)

జబ్బలుపూరులో మరికొందరి అరెస్టు

జబ్బలుపూరు, ఆగస్టు 17:—

మధ్యరాష్ట్రాల అసెంబ్లీ సభ్యులయిన సర్దారు అమర్సింగు సయిఘలు, పండిత రామగోపాలదేవాలీ, జెహారలాలుపటేలు, దీపచందు గోతలాలా, అర్జునసింగు, ఆర్. అగ్నిభోజ, బి. ఆర్. మంగలు, ముజుందారు గార్లను మరియుగురినిన్ని భారత అసెంబ్లీ సభ్యుడు సేటుగోవిందదాసుగారి నిన్నీ జబ్బలుపూరులోను, డిస్ట్రిక్టు కాన్సిలు అధ్యక్షుడు సయ్యదు అహమదుగారిని హూషంగాబాదులోను, నేడు అరెస్టుచేసారు. పిలాసపూరులో చాలామంది ప్రజలు రైల్వే కంపెనీసొత్తులకు నష్టమును కలిగించుటకు ప్రయత్నించారుగాని పోలీసువారు వారిని తరిమివేశారు. (అ. ప్రే.)

మద్రాసు విశ్వవిద్యాలయము

శ్రీ లక్ష్మణస్వామి మొదల్యారుగారు వైస్‌ఛాన్సలరుగ నియామకం

మద్రాసు, ఆగస్టు 18:—

ది. బ. శ్రీ లక్ష్మణస్వామిమొదల్యారు గారిని ఇవాళనుంచి మద్రాసు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలరుగ నియమిస్తున్నామని మద్రాసుగవర్నరు ప్రకటిస్తున్నారు.

ఇండ్ల అద్దె కంట్రోలు ఆర్డరు

మద్రాసు రాష్ట్రంలో లాగడ మద్రాసుప్రభుత్వం జారీచేసిన ఇండ్ల అద్దెల కంట్రోలు ఆర్డరు మద్రాసుకుగూడ వర్తింపజేస్తున్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్నారు.

పచ్చయప్పకాలేజికి సెలవు

మదరాసు, ఆగస్టు 18:—

నేటి ఉదయం ప్రిన్సిపాల్ ఆదిశేషులు నాయుడుగారి అధ్యక్షతను శ్రీ దేశాయి మృతికి సానుభూతిసభ పచ్చయప్ప కాలేజిలో జరుపబడి ఇవాళ సెలవుదినంగా ప్రకటించబడెను.

కామరాజ నాడారుగారి అరెస్టు

మదరాసు, ఆగస్టు 17:—

తమిళనాడు కాంగ్రెసు సంఘ అధ్యక్షులగు కా. కామరాజ నాడారుగారిని నిన్న విరుద్ధముగా నగరులో ఇండియా డిఫెన్సు చట్టంక్రింద అరెస్టుచేసి వెల్లూరు జెయిలుకు తీసుకొని పోయిరని తెలిసినది.

గుడ్సుబండి పట్టాలనుంచి తొలగుట

బి. బి. ఐ. రైల్వేసూపరింటెండెంటు ప్రకటన

బొంబాయి, ఆగస్టు 17:—

బి. బి. ఐ. రైల్వే డిస్ట్రిక్టు ట్రాఫికు సూపరింటెండెంటు ఘటుగారేనుంచి నేడు యీలాగు ఒక ప్రకటన చేశాడు:—

"పర్జంథయిన్సా స్టేషనులకు మధ్యన నిన్నరాత్రి గూడ్సుబండి పట్టాలనుంచి తొలగినది. అందువల్ల బళ్లు యీదారిని సరాసరిగా నడవడములేదు. ప్రయాణికులు ముల్తాను జంక్షనుమీదుగా పంపుతున్నారు. ఎల్లుండినుంచి బళ్లు సరిగా నడవవచ్చును.

(అ. ప్రే.)

టెలిగ్రాములు సకాలమునకు చేరకపోవుట

కలకత్తా టెలిగ్రాపు సూపరింటెండెంటు ప్రకటన

కలకత్తా, ఆగస్టు 17:—

ఈ ప్రకటనలో యీలాగు వున్నది.—ఇండియాలో ఉత్తరబెంగాలు (డార్జిలింగు) తోతప్ప తక్కిన అన్ని ప్రాంతాలతోను టెలిగ్రాఫులరాకపోకలకు నిరోధము లింకా తొలగలేదుగనక టెలిగ్రాములు చేరవలసిన వారికి సకాలమునకు చేరవు. చాలా ఆలస్యం గాచేరుతాయి." (అ. ప్రే.)

సర్ విజయరాగారు గవర్నరును సందర్శించుట

మదరాసు, ఆగస్టు 18:—

సర్ విజయరాగారు నేడు తుర్యాన్నం గవర్నరుగారిని సందర్శించి ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానమునందు వివరించిన అంశములను విన్నవించిరి. సర్ విజయరాగారు నిన్న సాయంత్రం మదరాసు వచ్చిరి.

జర్మను జలాంతర్గాముల విధ్వంసము

ముంచబడెను 3 చెడగొట్టబడెను

లండన్, ఆగస్టు 17:—

ఆదివారంరాత్రి ఇంగ్లాండు సముద్రతీరంవద్ద డోవరు జలసంధివద్ద ఒక జర్మను జలాంతర్గాము ముంచబడెను. 3 జర్మను జలాంతర్గాములు చెడగొట్టబడెను-అని అధికారరీత్యా బ్రిటిషు గవర్నమెంటు ప్రకటించెను.

జర్మను జలాంతర్గాముల విధ్వంసము

డోవరు జలసంధిలో ముంచబడిన ఆక్-బోటు అను జర్మను జలాంతర్గాము యొక్క జర్మను కమాండింగుఆఫీసరు హతుడయ్యెను. ఆ జలాంతర్గాములోని 15 మంది జర్మను నావికులు పట్టుకోబడిరి.

బ్రిటిష్‌నావలు భగ్నంగా తిరిగివచ్చెను. ఈ బ్రిటిష్‌నావలలో కొలదిమందికి మాత్రమే అపాయములు కలిగెను. వారిబంధువులకు తెలియజేయబడెను.

నోటీసు

తిరువల్లూరు డి॥ ము॥ కోర్టు
O. S. 646 of 1941

వాది:—మైనర్ వెంకట్రామానాయుడు by N.F. వేనమామ చేవ మలయ్యనాయుడు
5 వ ప్రతివాది:—నీలిశెట్టి అగ్నిశెట్టి.
5 వ ప్రతివాదికి సమ్మన్.

వైసెంబరులో వాది దావా సొత్తులను భాగించుకొనుటకు దావా చేయగా, నీ హాజరుకుగాను 31-8-42 కు వాయిదా వేయబడియున్నది.

తిరువల్లూరు 3-8-42 | M. పార్థసారథిఅయ్యంగారు, వాదివకీలు.

వేలము అమ్మకము

బైసాని కృష్ణయ్యచెట్టి ఇన్సాల్వెన్సీ పిటీషను నెం. 209/88.

మైసర్సు ముర్రె అండ్ కంపెనీ వారిచే యీ దిగువ ఎటములు వేలం వేయబడును. (1) తిరువత్తియ్యూరు గ్రామములో షుమారు 2 యం. 74 సెంట్ల మెరక భూమితోట, కొబ్బరితోపు ది 1942 సం॥ సెప్టెంబరు 16-వ తేదీ బుధవారం ఉదయము 9 గం॥లకు తిరువత్తియూరు గ్రామచావడియందు వేలం వేయబడును.

(2) కొరటూరు గ్రామములో 7 యకరముల పల్లభూమి, ది 1942 సం॥ సెప్టెంబరు 16-వ తేదీ బుధవారం సాయంత్రం 2-30 గం॥ లకు కొరటూరు గ్రామచావడియందు వేలం వేయబడును.

ఇతరవివరములకు మద్రాసు హైకోర్టు ఆఫీషియల్ అసైనీగారికిగాని లేదా 2/18, మౌంటురోడ్డు, మద్రాసునందలి వేలంవారులకుగాని వ్రాసుకొనుడు.

ఉచితము

రేడియం బంగారముతో తయారు చేయబడిన ఆభరణములను అమ్ముటకు ఏజంట్లు కావలెను. ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, రెండు ఉంగరములు, 6 తులముల బంగారము ఉచితముగా పంపబడును. ఉచితముగా పంపబడు యేజన్సీ మరతులకు వ్రాసుకొనుడు. d (2-9½)
ALLIED TRADERS
P. B. 261, LAHORE.

కాంగ్రెసునాయకులతో రాయబారం

లండను నేషనలు పీసు కౌన్సిలు తీర్మానము

లండను, ఆగస్టు 16:—

నే డిక్కడ లండను నేషనలు పీసు కౌన్సిలు కార్యసంఘసభ జరిగింది. ఆసభలో యీ రీతిగా ఒక తీర్మానము చేయబడెను. "ఇండియాలో వెంటనే తాత్కాలికముగా ప్రజాప్రభుత్వ మేర్పడవలెను. ముఖ్యములైన అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులున్నూ దీనిలోవుండవలెను. సామాన్యప్రజల ప్రతినిధులు కూడా దీనిలో వుంటేగాని యిది నిజమైన ప్రజాప్రభుత్వము కాజాలదు. ఇటువంటి ప్రభుత్వము యేర్పడితేగాని యిండియాలో మళ్లీ శాంతి యేర్పడదు గనక దీనినిగురించి బ్రిటను దొరతనమువారు మళ్లీ కాంగ్రెసు నాయకులతో రాయబారములను జరుపవలెను."

కేంబ్రిజ్జి విశ్వవిద్యాలయంలో అస్ట్రేలియా ప్రొఫెసరుగా వున్న సర్ ఆర్థరు యెడింగుటుగారీ కాన్సిలుకు అధ్యక్షుడు. బర్మింగుహాం బిషపు, ఛీఫు రబ్బీహర్జజు, జానుహ్యూలెటు జాన్సను (కౌంటరుబరీ కెథీడ్రలు) గార్లు దీనికి ఉపాధ్యక్షులు.

"మళ్లీ బ్రిటను దొరతనమువారు కాంగ్రెసు నాయకులతో రాయబారములను యింకా ప్రారంభించకపోవుట మిక్కిలి అనుచితము" అని బర్మింగుహాములో వున్న పార్లమెంటుసభ్యుడు సర్ రిచర్డు ఆక్లండుగారన్నారు.

రాజప్రతినిధికి జె. జె. సింగుగారి విజ్ఞప్తి

వాషింగ్టను, ఆగస్టు 16:—

పనుక భారత కాంగ్రెసు సంఘములో సభ్యుడుగా వుండిపట్టిన్ని యిప్పుడు అవెలికాలో యిండియా లీగుఅధ్యక్షుడుగా వున్నట్టిన్ని సర్దారు జే. జే. సింగుగారు నేడు విలేఖరులతో యీలాగు చెప్పారు.

"ఇప్పుడైనా రాజప్రతినిధి తలుచుకుంటే ఇండియాలో అల్లరులు నిలచిపోతాయి. దీనినిగురించి నేను రాజప్రతినిధికి విజ్ఞప్తిని పంపుతాను. ప్రభుత్వమువారు కఠినవిధానము నవలంబించుటవల్ల అల్లరులు అడగిపోయినాకూడా శాసనోల్లంఘన వుద్యమము అణిగిపోదు. అది బహిరంగముగా జరుపుటకు బదులుగా ప్రచ్ఛన్నముగా జరుపుతూనే వుంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను.

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.

శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్ ఆఫీసు, భీమవరం ప॥గో॥ (రిజిష్టర్డు)

క్యాటలాగు ఉచితము.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.



లివర్ & స్ప్లీన్ వ్యాధుల చే బాధ పడుచు, యితర ఔషధములచే నివారింపబడజాలని శిశువులు వేలకొలది, యీ అద్భుతఔషధ రాజముచే రక్షింపబడిరి.

జమ్మి వెంకటరమణయ్య గారి 'లివర్ క్యూర్' ప్రసిద్ధిగాంచిన వైద్యులు దీనిని వైద్య శాస్త్రములలోని నాళ విజయోత్పత్తి మగా శ్లాఘించుచున్నారు.

అందరి కొమ్ముల వద్ద దొరుకును; లేనిచో క్రింది విలాసమునకు వ్రాయుడు.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు, 1/1, బ్రాడీస్ రోడ్డు, మైలాపూర్, మద్రాసు.

ఇంకను: బొంబాయి, కలకత్తా, లాహోర్, బెంగళూరు, తిరువనంతపురములయందు కూడ ఆఫీసులు గలవు.

ఆంధ్రదేశంలో అరెస్టులు

శ్రీ మోతే నారాయణరావుగారి అరెస్టు

ఏలూరు, ఆగస్టు 15:— పశ్చిమగోదావరి జిల్లాకాంగ్రెసుసంఘకార్యదర్శి శ్రీ పత్తిరాజు రామమూర్తిగారు, ఏలూరుపట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ మోతే నారాయణరావు గారినిన్నటిరోజు ఇండియా డిఫెన్సురూల్సు 129 రూలుక్రింద అరెస్టుచేయబడిరి. నేడు నక్కా పెదవెంకయ్యగారిని, కారుమంచి రామమూర్తిగారిని, డా॥ఉప్పులూరి పట్టాభి రామయ్యగారిని అరెస్టుచేసిరి.

నేటి మధ్యాహ్నము ఏలూరు మ్యునిసిపలు సరిహద్దులలో రేకెత్తింపులు సభలు జరుపరాదని ఇం. డి. రూలు 56 కింద జిల్లా మేజస్ట్రేటుగారు ఉత్తర్వుచేసిరి.

కాకినాడ

(స్వకీయ విలేఖరులవద్దనుండి)

ఆగస్టు 16:—

కాకినాడ తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు తూ॥ గో॥ జిల్లాబోర్డు సభ్యుడు శ్రీ మర్ల ఫణిశాస్త్రిగారిని యీ రోజు ఉదయం కాకినాడ పోలీసువారు గొల్లపాలెంలో ఇం. డి. రూల్సుకింద అరెస్టుచేసిరి.

తెనాలి

ఆగస్టు 15:— తెనాలి వాస్తవ్యులు శ్రీ ఉపద్రష్ట వెంకట్రామయ్య, ఆరవేటి రామయ్య, తేలప్రోలు సుబ్బారావు, పోలేపెద్ది కృష్ణమూర్తి, కే. యస్. ప్రసాదు విద్యార్థి మొదలగువారిని అరెస్టుచేసి తెనాలి సబ్ జెయిలులో నుంచిరి.

నిడుబ్రోలు

ఆగస్టు 16:— పొన్నూరు ఐ. యల్. టి. డి. కంపెనీ షెడ్డు తగులపెట్టిన సందర్భంలో మాస్టరు విద్యార్థులను పోలీసువారును, మాచవరం నిడుబ్రోలు మధ్య రైల్వే లైను తెగగొట్టిన సందర్భంలో ఒక విద్యార్థిని రైల్వే అధికారులును అరెస్టుచేసిరి. నిడుబ్రోలు ఎడ్వర్డుబోర్డు హైస్కూలు ఒక వారం మూసివేయబడినది.

రాజమహేంద్రవరం

ఆగస్టు 16.- రాజమండ్రి పట్టణకాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు శ్రీడాక్టరు ఏ.బి. నాగేశ్వర రావుగారు, శ్రీ సూరంపూడి శ్రీహరి రావుగారిని నిన్నరాత్రి డిఫెన్సు, ఆఫ్ ఇండియా రూల్సుక్రింద అరెస్టుచేసిరి.

14 వ తేది రాత్రి ఎనిమిదిమంది వాలంటీర్లను ధవళేశ్వరముదగ్గర అరెస్టుచేసిరి.

నేడు రాజమహేంద్రవరములో హరితాళము జరిగినది.

నిషేధపు టుత్తరువు

డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టు 56 రూలు క్రింద తూర్పుగోదావరిజిల్లా మేజస్ట్రేటు గౌరవ శ్రీ టి. భాస్కరరావునాయుడు గారు రాజమండ్రి మునిసిపాలిటీలోను రాజమండ్రి పట్టణమునకు 10 మైళ్లలోను కాంగ్రెసు ఉద్యమమును బలపరచుటకుగాను సభలుకాని, ఉత్సవములుకాని, పిక్కెటింగులుకాని, సమ్మెలుకాని జరుపరాదనియు, యీ ఆర్డరు తిరిగి రద్దు చేయువరకు అమలులో నుండియు నేడు ఆర్డరును ప్రకటించిరి. (స్వ. వి.)

మదనపల్లిలో నిషేధపు టుత్తరువు

మదనపల్లి, ఆగస్టు 17:— మదనపల్లిలో కాంగ్రెసుకు సంబంధించిన సమావేశాలుగాని, కాంగ్రెసు అభిమానులు చేయునట్టి సమావేశాలుగాని న్యాయబద్ధమైనవిగాని తెలియజేస్తూ చిత్తూరుజిల్లా కలెక్టరుగారు జిల్లాకంతటికి ఉత్తర్వుచేసినారు. నేడు ఆ ఉత్తరువును మదనపల్లెలో దండోరామూలకంగా తెలియజేశారు. (స్వ. వి.)

కాకినాడలో అసమ్మతిసభ

కాకినాడ, ఆగస్టు 16:— నిన్న సాయంత్రం సుమారు 1000 మంది విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపి "దేశనాయకుల వెంటనే విడుదల చెయ్యాలి"నే నినాదాలతో ముఖ్య నగరవీధులవెంబడి తిరిగి కాంగ్రెసు మెమోరియల్ పార్కుసమీపమున గొప్ప బహిరంగ సభ జరిపి కాంగ్రెసునాయకుల అరెస్టుచేసినందులకు ప్రభుత్వచర్య నధిక్షేపించుచు తీర్మానముచేసిరి. మరియు వివిధప్రాంతముల విద్యార్థులపై లాఠీఛార్జీలు, కాల్పులు నిరసించిరి. నాయకులవెంటనే విడుదలచెయ్యాలని, కాంగ్రెసుసంఘాలపై నిషేధాజ్ఞ తొలగించాలని తీర్మానాలు గావించిరి. సభకు జిల్లా స్టూడెంట్సు ఫెడరేషను కార్యదర్శి బి. వి. రమణమూర్తిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ డి. యస్. చౌదరి, ఎమ్. పట్టాభిరామయ్య, పి. మార్కండేయరాజు, సౌభాగ్యవల్లి మాట్లాడిరి. (స్వ. వి.)

గుంటూరులో పోలీసుకాల్పుల ఖండన

గుంటూరు, ఆగస్టు 15:— గుంటూరు న్యాయవాది సంఘము నిన్న సాయంకాలము శ్రీయుత దేశరాజు హనుమంతరావుగారి (జిల్లా యుద్ధపు కమిటీ సభ్యుడు) అధ్యక్షతక్రింద సమావేశమై 13 వ తేదీ సాయంకాలము గాంధిపార్కులో పోలీసువారి కాల్పులు అక్రమమనియు, అన్యాయమనియు, తీవ్రముగా ఖండించిరి.

హిందు కళాశాల కమిటీవారు శ్రీయుత దేశరాజు హనుమంతరావుగారి అధ్యక్షతక్రిందను, హిందూస్కూలు కమిటీవారు శ్రీయుత యేకా దండయ్యపంతులుగారి అధ్యక్షతక్రిందను సమావేశమై గాంధిపార్కులో జరిగిన పోలీసుకాల్పులను తీవ్రముగా ఖండించిరి.

హిందూకళాశాల, హిందూస్కూలు పాలకవర్గమువారి ఆజ్ఞను ప్రకారము హిందూ కళాశాల, హిందూస్కూలు, రెండును ఒక వారమురోజులవరకు మూయబడును.

సెక్షను 144 యిచ్చినందువల్ల ఆంధ్ర క్రైస్తవకళాశాల ప్రిన్సిపాలు వారి కళాశాలకూడా మూసివేసినారు.

శ్రీయుత మందపాటి సూర్యరావు కుమార్డు 13 వ తేదీ కాల్పులలో తుపాకిదెబ్బ తగిలి 14 వ తేదీ చనిపోయారు. ఈవిద్యార్థి ఈ పట్టణపు కళాశాలలో చదువుచుండెడివాడు. వీరితో 5 మంది చనిపోయారు. ఇప్పుడు యిచ్చట ప్రశాంత పరిస్థితులు యేర్పడినవి.

తెనాలిలో 144 సెక్షన్

తెనాలి, ఆగస్టు 16:— తెనాలిపట్టణములోను, 5 మైళ్లలోపుగా పరిసరగ్రామముల వరకును 1 నెల రోజుల వరకు యేవిధమగు ఊరేగింపులు, సభలు జరుపరాదని రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు 144 సెక్షను ఉత్తరువును జారీచేసిరి.

పాఠశాల మూయవలసిందని తలిదండ్రుల కోరిక

మదనపల్లి, ఆగస్టు 15:— స్థానిక బోర్డుహైస్కూలుయొక్క తలిదండ్రుల సమావేశము శ్రీమతి బ్రంట్లీగారి అధ్యక్షతను నిన్నటిదినము సమావేశమై ప్రస్తుత పరిస్థితులలో తమ పిల్లలను పాఠశాలకు పంపలేమని, అందువలనసోమవారం(17 తేది) నుంచీ ఒకవారము రోజులుస్కూలు మూయవలసిందనీ బోర్డు అధికారులను కోరుతూ తీర్మానించినారు. ఇట్టి పరిస్థితులను జిల్లా విద్యాశాఖాధికారికి తెలియజేయడానికై నలుగురు కలిసిన ఒక రాయబారాన్ని పంపుటకున్నూ తీర్మానించినారు. (స్వ. వి.)

హిందూపురము విద్యార్థులపై లాఠీఛార్జీ

విద్యార్థుల ఊరేగింపు ప్రదర్శనాలు

(స్వకీయవిలేఖరి)

హిందూపురము, ఆగస్టు 17:— ఈ దినము ఉదయమునుండియు స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థులును, తదితర స్కూళ్లు విద్యార్థులును చేరి పట్టణ ముఖ్య వీధులనుండా జాతీయనినాదాలతోను ఊరేగింపు ప్రదర్శనములు జరిపిరి. కొన్ని ముస్లిం అంగళ్లు తప్ప పురములోని అంగళ్లన్నియు మూసివేయబడెను. విద్యార్థుల ఊరేగింపు ముఖ్య వీధులన్నియు తిరిగి హైస్కూలువద్ద చేరెను. స్కూలును మూయవలసిందని విద్యార్థులు స్కూలుఅధికార్లనుకోరగా వారాటంక చేయలేదు. దానిపై విద్యార్థులు బలవంతముగ స్కూలును మూయుటకు ప్రయత్నించిరి. వెంటనే పోలీసువారు ఆయుధముల తో పైచోటికి వచ్చిరి. విద్యార్థులు చెదరిపోయిరి. కాని ప్రజలు గుంపులుగుంపులుగా చేరిరి. విద్యార్థులు, ప్రజలుచేరి ప్రక్కన నున్న గాంధీచౌకులో చేరిరి. అంతకొంత అల్లరి జరిగెను. పోలీసువారు లాఠీఛార్జీ చేసిరి. గుంపు చెదరిపోయెను. సూర్యనారాయణ అను బాలునికి తలపై బాగాగాయము తగిలెను. మరికొందరికి లాఠీఛార్జీవల్ల కొద్ది గాయములే తగిలెను. పరిస్థితి శాంతించింది. పోలీసువారు కాపలాయున్నారు. పురములో చాలవరకు హర్తాళము జరుపబడెను.

మదనపల్లిలో అసమ్మతి సభ

మదనపల్లి, ఆగస్టు 17:— చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులును, ఎం. ఎల్. ఎ., ను అయిన శ్రీ టి. యస్. రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను మదనపల్లి పట్టణ తాలూకా కాంగ్రెసుసంఘముల తీర్పున నిన్నటిదినం గాంధిమైదానములో ఒక పౌరసభ జరుపబడెను. శ్రీయుతులు కె. సరసింహారెడ్డి, యం. వి. పాపన్నగుప్త, టి. జి. గుప్త, నూతి రాధాకృష్ణయ్య మొదలగు వారలు ప్రభుత్వముయొక్క దమననీతిని, పోలీసుకాల్పులను నిరసిస్తూ ఉపన్యాసములు గావించిరి.

బోర్డు హైస్కూలుసమ్మె

బోర్డు హైస్కూలు విద్యార్థులు సమ్మెకట్టి పాఠశాలకు వెళ్లడము నేడు మానివేసినారు. థియా సాఫికల్ కళాశాలాహైస్కూలు విద్యార్థులు కూడా నేడు ఉదయం వెళ్లడం మానివేయుటకై ప్రయత్నించునంతలో మహాదేవదేశాయి మృతికి తమ సంతాపాన్ని తెలియజేయడానికి కళాశాల పాఠశాలలు మూయబడెను.

నెల్లూరు మతకలహం కేసు

సెషన్సులో ముద్దాయిల విడుదల

నెల్లూరు, ఆగస్టు 16:— నెల్లూరు హిందూ మహమ్మదీయ సంఘర్షణలో 29-10-41 తేదీ రాత్రి 7 గంటలకు షేకు హుసేనును కొట్టిపట్లు పోలీసువారు శ్రీయుతులు పెనుబోలు సుబ్బరామయ్య శెట్టి, వాకాటి రంగయ్యశెట్టి, అయితా హనుమంతశెట్టి, బి. కోటయ్య, నారు రామకృష్ణయ్య, వి. సుబ్బరామయ్య, టి. సుందరయ్య, జి. పెద్దపోలయ్య, జి. వెంకటరంగం, గంగాధరం, కోటయ్యగార్లమీద క్రిమినల్ ప్రొసీజరుకోడు 307, 147 సెక్షనుల క్రింద కేసు పెట్టగా అది నెల్లూరుజిల్లా సెషన్సుకు కమిటు అయినది. దానిని సెషన్సు జడ్జిగారు విచారించి నిన్న (15-8-42) ముద్దాయిలు నేరస్థులుకారని కేసును తోసివేసిరి. (స్వ. వి.)

వెద్దాపురం

ఆగస్టు 15— నిన్నను స్థానిక డిప్యూటి కలక్టరు యస్. కృష్ణస్వామిపిళ్లెగారు బి. ఒ. ఫి. గుమాస్తా పేరి కామేశ్వరశర్మను, దేవత సత్యనారాయణమూర్తిని కిరసనాయిలు శ్రీ గవర్నమెంటువారి కంట్రోలు ధర 4-8-0 లకు బదులుగా 5-4-0 కును 5-14-0 కును అమ్మినందులకున్ను తప్పుడు రశీదులు యిచ్చినందులకున్ను (81-4 దేశ నిబంధన చట్టముక్రింద) చెరి ఒకనెల విడి శిక్ష వేసిరి. (స్వ. వి.)

నిడుబ్రోలు

ఆగస్టు 16:— నిడుబ్రోలు రయిలుస్టేషన్ సమీపములో నున్న ఆలపాటి సుబ్బారాయుడుగారి కిస్సనాయిలు కొట్టులో కొందరు ప్రజలు ప్రవేశించి 300 డబ్బాలు దోచుకొనిరి.

యీ రోజు పొన్నూరు డివిజన్ మాజిస్ట్రేటు పోలీసువారు వెళ్లి వచ్చివేసి కొన్నిబోట్లకిస్సనాయిలు డబ్బాలు పట్టుకొనిరి. తగిన చర్యలు, అల్లరులు జరుగకుండా పోలీసులు కాపలా కాయుచున్నారు. (స్వ. వి.)

పెరంబూరు వర్కర్ల సభలపై నిషేధం

144 సెక్షనుక్రింద ప్రభుత్వోత్తర్వు

మద్రాసు, ఆగస్టు 18:— పెరంబూరులో నిన్న సాయంత్రం జరగవలసిన ఎం. ఎస్. ఎం. రైల్వే ఉద్యోగుల సంఘపక్ష వైదాపేట సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ. బ్రా. కోడ్ 144 (ఎ) సెక్షను క్రింద నిషేధపు టుత్తర్వును జారీచేయుట వల్ల ఆపివేయబడెను.

పై ఉత్తర్వు సంఘ ఉపాధ్యక్షులు డగు శ్రీ ఆర్. కృష్ణస్వామి, జనరల్ సెక్రటరీ నారాయణస్వామి, బ్రాంచి సెక్రటరీ జంబులింగం గారలకు అందజేయబడెను.

అల్లరులకు దారితీసి శాంతిని చెడగొట్టునని ప్రభుత్వమువారి సంకల్పము.

వెంగల్పట్టు డివిజను పెరంబూరులో 15 రోజులపాటు సభలు, ఊరేగింపులు నిషేధించబడెను.

మద్రాసు విద్యార్థుల సమ్మె

అంతులేకుండా సాగింప సంకల్పం

చెన్నపురి, ఆగస్టు 17:— లా కాలేజి విద్యార్థులు చాలమంది నిన్న కాలేజికి పోలేదు. కాలేజి టెన్నిస్ కోర్టులో సభజరిపిరి. సి. ఎస్. టి. ఇన్‌స్టిట్యూట్, సెంటు పాల్సు హైస్కూలు విద్యార్థులు అటచేరి అంతులేకుండా సమ్మె సాగింప నిశ్చయించిరి. తెక్కలాజికల్ స్కూలు విద్యార్థులుగూడా నిన్న బడి మానిరి.

దేశాయి మరణానికి సంతాపం

ప్రిన్సిపాల్ అధ్యక్షతను లయోలా కళాశాల విద్యార్థులు నిన్న దేశాయి మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు. స్టాన్లీ మెడికల్ కాలేజి విద్యార్థులు సానుభూతి సూచకంగ నిన్న బడికిపోలేదు.

క్రిస్టియన్, ప్రెసిడెన్సీ కాలేజీలకు సెలవొసంగబడెను.

ఆంధ్ర మహాసభ

పశ్చిమకృష్ణా స్థాయిసంఘం ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, ఆగస్టు 16:— ఈనెల 12 వ తేదీ బుధవారం రోజున సాయంత్రం 4 గంటలకు ఆంధ్ర పార్లమెంటు హౌస్ లో పశ్చిమ కృష్ణాజిల్లా ఆంధ్ర సంఘసమావేశం జరిగి యీ క్రిందివారిని ఆంధ్రమహాసభాస్థాయిసంఘ ప్రతినిధులుగా యీ జిల్లాతరఫున ఎన్నుకొనిరి.

శ్రీయుతులు ఉయ్యూరు కుమారరాజా రంగయ్యప్పారావు, పిన్నమనేని పున్నయ్య, గుమ్మడిదల సుబ్బారావు, పండ్రంగి కేశవరావు, యద్దనపూడి రామబ్రహ్మం, గరికపాటి కృష్ణమూర్తి, కడియాల కోటయ్య చౌదరీ, జనాబ్ మహబూబ్ ఆలీబేగ్ సాహేబ్‌గార్లు. నూతన వర్షరమునకు శ్రీ ఉయ్యూరు కుమారరాజా రంగయ్యప్పారావుగారిని అధ్యక్షులుగను, ఆలీబేగ్ సాహెబుగారిని ఉపాధ్యక్షులుగను, యద్దనపూడి రామబ్రహ్మంగారిని కార్యదర్శిగను ఎన్నుకోవడమైనది.

మదనపల్లి

ఆగస్టు 16:- మదనపల్లి జాయింటు మేజస్ట్రేటుగారైన శ్రీ ఎస్. ఎ. యం. ఖాన్ గారు, పుంగనూరులో టోకు వర్తకుడైన శ్రీ వెంకటరత్నంశెట్టిగారు, ఎనిమిదిబస్తాల ఆస్కాచక్కరను నిలువచేసినాడనే నేరం మీద 20 రూపాయలు జరిమానా విధించిరి. పుంగనూరు సబ్ మేజస్ట్రేటుగారు సోదా చేసి యుండిరి.

మదనపల్లి బోర్డుహైస్కూలు ఉపాధ్యాయసంఘముయొక్క ఉపక్రమోపన్యాసమును, భారతీయ భూగోళశాస్త్ర సంఘపు కార్యదర్శిగారైన శ్రీ. ఎస్. సుబ్రహ్మణ్యంగారు రాసంగిరి. చిత్తూరుజిల్లా ఉపాధ్యాయసంఘ ముఖ్యులైన శ్రీ ఎ. యస్. వెంకటరామన్‌గారు రచ్చకుడి వహించిరి. కార్యదర్శి టి. ఆర్. సుందరేశయ్యగారు అభినందనము లర్పించిరి. (స్వ. వి.)

తెనాలి మునిసిపల్ కమీషనరుగారి బదిలీ

తెనాలి, ఆగస్టు 16:— తెనాలి మునిసిపల్ కమీషనరు శ్రీ ఎస్. క్రిష్ణయ్యశెట్టిగారు గుంటూరు నకు బదిలీగా బడిన సందర్భంలో తిరిగి వారికి పంచాయితీ బోర్డు వైస్‌ప్రెసిడెంటుగా నున్న శ్రీ పి. కోటినింగంగారు వర్షాప్రారంభంనుండి వచ్చి చార్జితీసికొనిరి. (స్వ. వి.)

అజీర్ణమైతే భయపడకుడు

ప్రజలు అనుభవించు బాధలకు పదిలో తొమ్మిదవవంతు అజీర్ణమే కారణము. మీరు సాధారణముగా భుజించు ఆహారములో మీకు ఆరోగ్యము, సత్తువనిచ్చుపదార్థములు యుండవలెను. ఆయాహారము మీకు కడుపులో మంట గలుగజేసి, వాయువుచే కడుపు ఉబ్బిన మీరెట్లు ఆరోగ్యవంతులుగా నుందురు? లాక్టోపెప్టీన్ సేవించిన అతిత్వరలో ఈ బాధలనుండి ముక్తులగుదురు.

LACTOPEPTINE

లాక్టోపెప్టీన్ ఆహారం సహజరీతివలె జీర్ణమగునట్లు చేయును

లాక్టోపెప్టీన్‌లోని రసాయనగుణ మివియే. సహజరీతివలె ఆహారము జీర్ణమగును. సహజముగా జీర్ణమగుటకు ఏపదార్థములు అవసరమో అపదార్థములన్నియు ఇందులో నున్నవి. మీ భోజనానంతరము దీనిని సేవించి పరీక్షించుచుండ్లిట్లిబాధలగాని, కష్టముగాని లేకుండ ఉల్లాసముతో నుందురు. మీరు మారిన గుణమునకు మీరే ఆశ్చర్యపడుదురు. లాక్టోపెప్టీన్ మూడుపరిమాణములగా అభించును. చిల్లలు, పౌడరు, ద్రవము.

అందరు కిమిస్టులవద్ద, అన్ని బ్రిళ్లలో అమ్మబడును.

హాయ్-హాయ్

"సంజీవి మాల్‌టెడ్ ఫుడ్"

సంజీవి డిపో

కొత్తపల్లి - (తూ. గో. జిల్లా)

ఒక్కగ్లాసు "సంజీవి మాల్‌టెడ్ ఫుడ్"

కలిపినపాలు, సమ్మిళితమైన మీ ప్రాణమునకు హాయిని; బలహీనమైన మీ దేహమునకు పుష్టినీ; సమకూర్చును. ఇది జీవనీయ పదార్థముల (విటమిను) మిళితమైన అమూల్య దేశీయ ఆహార పానీయము.

ఆంధ్ర, నైజాం, దత్తమండలాలకు

సోల్ ఏజెంట్లు:— తటవర్తి నారాయణమూర్తి అండ్ సన్సు, భీమవరం. (ప. గో. జిల్లా.)

66 INDIA'S NAVY CALLING! "

If you desire to secure employment which gives you excellent pay with good prospects and an open air and healthy life, then you cannot do better than join the Royal Indian Navy.

Vacancies exist for Seamen, Stokers, Signalmen, Telegraphists, Stewards and Cooks.

Pay on entry :—

Signalmen and Telegraphists ... Rs. 60/- per month
Seamen and Stokers ... Rs. 40/- per month

Free rations and uniforms for all. Candidates should be educated, with a working knowledge of English.

For further particulars apply to the nearest Recruiting Office.

Join the ROYAL INDIAN NAVY

Head office: Delhi. Govt. Regd.

శ్రీ లక్ష్మి పజిల్స్ డిపార్టుమెంటు, నెం. 11 ఎ.

రు. 50,000 గెలుపొందుడు.

అతి లేలిక! ప్రయత్నించండి!! గ్యారంటీగా యివ్వబడును!!!

గవర్నమెంటు గెజిట్ ఆఫీసర్ల అధికారములో నడపబడుచున్నది.

ముగింపు తేది: 30—8—42 ఫలితములు: 5—9—42

48

మొదటి బహుమానము, సీలు ఆన్సరులో ప్రతి సంఖ్య సరిపోవు ఆన్సరు పంపినవారికి	రూ.	25,000
రెండవ బహుమానము, సీలు ఆన్సరులోని 2 వరుసలు సరిగా పంపినవారికి	రూ.	15,000
మూడవ బహుమానము, సీలు ఆన్సరులోని క్రిందివరుస సరిగా పంపినవారికి	రూ.	6,000
ఎక్కువ కూపన్లు, అనగా 250 కు పైగా పంపినవారికి	రూ.	3,000
మెరిటు బహుమానాలు	రూ.	1,000

ప్రతివందకూపన్లు పంపిన వారికి రు. 15 విలువగల బంగారపు ఉంగరం బహుమతి పొందినను పొందకపోయినను అదనముగా ఇచ్చెదము.

ప్రవేశ రుసుము:— చతురము 1-కి రు. 0-4-0 చొ॥ రూపాయికి 5 చొ॥ ఎన్ని అయినా పంపవచ్చును.

పై చతురములో 10 మొదలు 40 వరకుగల సంఖ్యలనువాడి, అడ్డముగాని, నిలువుగాని పేరి కూడివచో వెయ్యి 48 రావలెను. ఒక్కసంఖ్య ఒక్కసారి మాత్రమే వాడవలెను. దీని సీలుఆన్సరు (Rev. Bank of India) లో సీలుచేసియుంచితిమి.

నిబంధనలు:— పైన తెల్పిన రేటుప్రకారము తెల్లకాగితముమీద పేరి యెన్నిచతురములైనా పంపవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాని, క్రాస్ చేయని పోస్టులఆర్డరుద్వారాగాని పంపవలెను. మనియార్డరు కట్టినయెడల రశీదు చతురములతో జతపర్చి పంపవలెను. ప్రైజులిస్టు కావలసినవారు 0-1-6 కవరు పంపవలెను. ముగింపురోజునకూడా మీ గ్రామములో సామ్ము మనియార్డరుచేసి చతురములు పంపుకోవచ్చును. బెజవాడలో వున్నవారు స్వయంగా మా ఆఫీసుకు వచ్చి సామ్ము చెల్లించి రశీదు పొందవచ్చును. ఈ కాంపిటిషనువిషయమై వుత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

గమనిక:— 20—8—42 తేదీ లోపుగా, 250 కూపన్లకు పైన పంపినవారికి రూ 75—0—0 లు రొక్కం యిచ్చెదము. బహుమతిపొందిన పొందకపోయినను యిచ్చెదము. 25—8—42 తేదీ లోపుగా 150 కూపన్లకుపైగా పంపినవారికి ప్రేమ గ్రామఫోనుగాని రూ 40—0—0 లు రొక్కంగాని యిచ్చెదము. బహుమతులయందు మార్పు లేదియు యుండవు

సెం. 10 ఎ. సీలుఆన్సరు.

13	18	14
20	10	15
12	17	16

సామ్ము, కూపన్లు, యీవిలాసమునకు పంపవలెను. బహుమతులు 10—9—42 ఇవ్వబడును.

మేనేజరు, శ్రీలక్ష్మి పజిల్స్ డిపార్టుమెంటు నెం. 11 ఎ. యంచిపేట, బెజవాడ.

పజిల్ డిపార్టుమెంటులో పనిచేయుటకు మంచి ఏజంట్లు కావలెను. నూటికి రూ. 10-0-0 చొ॥ కమీషను యిచ్చెదము. పూర్తి వివరములకు పై అడ్రసుకు వ్రాయుడు.

ఇండియాలోని బంగారం వంటి పంటలు...

ఇండియాలోని బంగారంవంటి పంటలు

జర్మనీ స్వాధీనంచేసికొనిన యూరపు దేశాల్లో, జపాను స్వాధీనంచేసికొనిన పైనా ప్రాంతాల్లో పంటలను శత్రువులు కొల్లగొట్టుకొనిపోతున్నారు. న్యాయంగా అనుభవించవలసిన రైతులు సులువుగా మాడి చచ్చిపోతున్నారు. మనకు ముఖ్యాధారము వ్యవసాయమైన ఇండియాలో ఇది జరగనివ్వగలమా? అనేక ఉత్పత్తి సాధనాలన్న ఇండియా శత్రువులదృష్టిలో పడింది. మనలను లోబరచుకొనేందుకు జపాను తియ్యటి మాటలను చెప్పును. ఆమాటలవిషయంలో జాగ్రత్తసుమా! జపానువారు వచ్చిన-స్త్రీలు, పిల్లలు మాడుటయే గనుక వారిని ఎదుర్కొనేందులకు సంయుక్తంగా మీశక్తులను ఉపయోగించండి.

జపానువారి నెదుర్కొనుటకై దేశీయ యుద్ధరంగమును తయారుచేయుడు.

మెయికోపు పతనమువల్ల రష్యాకు పెట్రోలునష్టము

గాజ్ని పెట్రోలుగనులవంకకు శత్రువు నడచుచున్నాడు

క్యూబానునదిని జర్మనులుదాటినట్లు రష్యను ప్రకటన

స్టాలిన్‌గ్రాడు రంగములో జర్మనుదాడులు నిరోధింపబడుచున్నవి

మాస్కో, ఆగస్టు 18:—

కాకసస్ రంగంలో మెయికోపునుండి 30 లక్షల టన్నుల పెట్రోలు రష్యనులు తీయుచుండిరి. అట్టి మెయికోపు ఇప్పుడు శత్రువశమైనది.

క్రాస్నోడారులో క్యూబానునదిని శత్రువు దాటినట్లును గ్రాజ్నీమార్గమున అధిక సంఖ్యాకమగు శత్రుసేనను నిలువరింపజాలక రష్యనులు కొంతవెనుకకు త్రొక్కినట్లును చివ్వకు వెలువడిన రష్యను ప్రకటనలో కలదు.

స్టాలిన్‌గ్రాడు రంగంలో జర్మనులు డాన్‌నదిని ఇంకను దాటలేదు. అచ్చట తీవ్రయుద్ధములు జరుగుచున్నవి.

కాకసస్ రంగం

మాస్కో, ఆగస్టు 17:—

మెయికోపు నుండి రష్యనులు వెడలిపోయిన తర్వాత కాకసస్‌రంగములో చెప్పదగినదేమియు జరుగలేదు. మెయికోపులో విమానము లుపయోగింపదగిన శ్రేష్ఠమగు పెట్రోలు లభించుచుండెను. ఏటా మొత్తం 30 లక్షల టన్నులపెట్రోలు ఇచ్చుటను, 60 లక్షల టన్నుల పెట్రోలు గ్రాజ్నీలోను బాకూలో 210 లక్షల టన్నులపెట్రోలును రష్యనుల కుపయోగపడును. మెయికోపుపని తీరనది కనుకఇక గ్రాజ్ని పెట్రోలు గనులు పట్టుకొనుటకై మినరాల్నీ వాడీనుండి గ్రాజ్నీవంకకు శత్రువు పోవుచున్నాడు. మినరాల్నీవాడీ గ్రాజ్నీకి 140మైళ్లదూరము.

మెయికోపు గ్రాజ్నీలు పోయినను రష్యనులకు బాకూ మిగులును, కాని మెయికోపుపతనము రష్యనులకు పెట్రోలు విషయమున పెద్దదెబ్బఅనియే చెప్పవచ్చును. బాకూకూడా శత్రువశమైనచో విపరీతపరిస్థితి ఏర్పడును.

గ్రాజ్నీపెట్రోలుగనుల వశపరచుకొన శత్రుసంకల్పము

మెయికోపులో పెట్రోలుచుక్కయైనను దక్కకపోవుటవల్ల ఆశాభంగము పొందిన జర్మనులు మినరాల్నీవాడీనుండి గ్రాజ్నీ పెట్రోలు గనులవంకకు ముందుకు నడచుచున్నారు. వారిప్పుడు గ్రాజ్నీకి 140 మైళ్ల దూరములో నున్నారు. మినరాల్నీవాడీ చుట్టుప్రక్కల దారుణమగు యుద్ధముజరుగుచున్నది. ఈయుద్ధములో జర్మనులు టాంకులను సాయుధ మోటారు శకటములను విచ్చలవిడిగా ఉపయోగించుచున్నారు.

నవరాసిస్కువై జర్మనులదృష్టి

క్రాస్నోడారు ప్రదేశమునుండి బయలుదేరి క్యూబానునదినిదాటి కడమరగానున్న నల్లసముద్రపురేవు లగు నవరాసిస్కు టుయెప్సీలను పట్టుకొనుటకు జర్మనులు గొప్ప సాయుధమోటారు శకటదళములతో ప్రారంభించిన ప్రయత్నము ఇంతవరకు ఏవిధముగానుపు లోన్ముఖముకాలేదు. క్రాస్నోడారు చుట్టుప్రక్కల శత్రుదాడులు మరలింపబడినట్లు రష్యను ప్రకటనలో కలదు.

క్యూబానునదిని శత్రువు ఇంకను ఎక్కడను దాటలేదు. ఒక్కచోట మాత్రము ఉత్తరపు ఒడ్డునుండి కొంత శత్రుసేన దక్షిణపు ఒడ్డుకు వచ్చెనుగాని రష్యనులతో పోరాటాలక మరల ఉత్తరపుఒడ్డుకు పారిపోయెను. 200 మంది జర్మనుసైనికులు నిహతులైరి.

క్యూబాన్‌నది ఉత్తరమునసే ఇంకను ఘోరమగు యుద్ధము జరుగుచున్నది. నదిని దాటుటకు శత్రువును కొంతమైనను సందు దొరుకుటలేదు.

నవరాసిస్కువై శత్రువిమాన తండములు

నల్లసముద్రపు రేవులగు నవరాసిస్కు టుయాప్సీలపైన ప్రత్యేకముగా దాడులు జరిపించుటకుగాను గొప్ప శత్రువిమానదళము ప్రత్యేకింపబడెను. దాడులు చాలా తీవ్రముగా సాగుచున్నవి.

స్టాలిన్‌గ్రాడు రంగం

ఉత్తరమునుండి స్టాలిన్‌గ్రాడుకు వచ్చు మార్గమున క్లెట్స్కాయాకు దక్షిణమున డాన్‌నది పడమటి తీరముదాకా కూడా ఇంకను జర్మనులు రాలేదు.

స్టాలిన్‌గ్రాడు ఇంకను 40 మైళ్ల దూరము

పడమటి ఒడ్డునుండి తూర్పు ఒడ్డుకు దాటిన తర్వాత స్టాలిన్‌గ్రాడును చేరుకొనుటకు జర్మనులు ఇంకను 40 మైళ్ల దూరము ప్రయాణము చేయవలసియుండును.

జర్మనుదాడులు నిలువరింపబడినవి

జర్మనులిచ్చట పెద్దయెత్తున క్రొత్తదాడి ప్రారంభించిరనియు నిన్నరాత్రి యంతయు భీషణముగా పోరుకొనసాగెననియు జర్మను టాంకులు విశేషముగా పాల్గొనెననియు రష్యనుప్రకటన తెలుపుచున్నది. ఒక చోట మూడుసార్లు వరుసగా జర్మనులు దాడులు సాగించిరి. కాని శత్రువు ఒక్క అడుగైనను ముందుకు సాగలేదని తర్వాత వచ్చిన వార్తనుబట్టి తెలియుచున్నది.

తాటల్నికోవో ప్రదేశము

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమునుండి వచ్చు మార్గమున కాటల్నికోవోకు ఉత్తరమున జర్మనుదాడులకు మితములేదు. ఎన్నిమార్లు జర్మనులు ముందుకువచ్చిన అన్నిమార్లును వారిని నిలువరించి తరిమివేసినట్లు రష్యను ప్రకటనలో కలదు. రష్యనులు తామున్న స్థలములలోనే నిలబడి పోరుచున్నారుగాని అడుగైనను వెనుకకు తగ్గలేదు. కాటల్నికోవో ప్రదేశములో జర్మను సంరంభము ప్రస్తుతము విఫలమైన దని రాయిటరు విలేఖరి అభిప్రాయము. జర్మను లిచ్చటికి క్రొత్తసేనలను తెచ్చుచున్నారు.

ఆస్ట్రాఖానుకు 200 మైళ్ల దూరమున పోరు

వాల్గానది ముఖద్వారమున నున్న ఆస్ట్రాఖానుకు 200 మైళ్ల దూరమున కాటల్నికోవోకు దక్షిణమున ఉభయపక్షసేనలును తలపడినవి.

ఇతరరంగములు

పరోనెజు రంగంలో జర్మనులు గొప్ప టాంకుయుద్ధమును ప్రారంభించిరి. రష్యనులు మొదట కొంచెము వెనుకకు తగ్గినను మరల ముందుకువచ్చి యథాస్థానములనాక్రమించిరి.

బ్రియాన్స్క్ రంగంలో కొన్నిచోట్ల రష్యనులకు విజయము చేకూరినట్లు యుద్ధభూమినుండి వార్తలు వచ్చెను.

మోలటోవుకు క్రొత్తఉన్నతపదవి

స్టాలిను ప్రధానమంత్రి పదవిలో నున్నాడు

లండను, ఆగస్టు 17:—

రష్యను ప్రజాప్రతినిధిమండలికి రష్యా విదేశాంగమంత్రియైనట్టి మోలటోవు ప్రధానవైసు చెయిర్మనుగా నియమింపబడెను. అనగా రష్యాలోని ప్రధాన మంత్రివంటి పదవిని వహించెను. ఆప్రజాప్రతినిధి మండలికి స్టాలినుగారు అధ్యక్షులుగా నున్నారు. మోలటోవుగారికి యీపదవి నొసంగుచు ప్రెసిడెంటుఅగు కాలినిను గారు ఆర్డరుకాగితంమీద సంతకం చేసిరి.

ఛైంచి ఇండో-చైనాపై చైనా విమానాల దాడి

లండను, ఆగస్టు 17:—

చైనాను రేడియో ఇట్లు ప్రకటించెను:- ఛైంచి ఇండో-చైనాలోని హైఫాను మీదను పోనాయిమీదను చైనావిమానాలు దాడిచేసెను.

ఇంగ్లాండుపై జర్మను విమానదాడి

లండను, ఆగస్టు 17:—

గతరాత్రి ఇంగ్లాండుమీదకు జర్మను విమానాలు దాడిచేసెను. మిడ్లాండ్సులోని కొన్ని గ్రామాలమీద బాంబులు పడెను. ఎవరికీ దెబ్బలు తగులలేదు. నష్టమత్యల్పం. (యు. ప్రె.)

సొలొమోను దీవులవద్ద యుద్ధము

జపానుసేనలు మోరెస్బీ మీదకు దండెత్తుట

లండను, ఆగస్టు 17:—

సొలొమోను దీవులవద్ద యుద్ధము ఏవిధంగా జరుగుచున్నదో గత శుక్రవారమునుండియు అమెరికా నౌకాశాఖవారు ప్రకటన ఏమియు చేయలేదు. కాని, అక్కడ యుద్ధము తృప్తికరముగానే సాగుచున్నదని మాత్రము చెప్పుచున్నారు.

న్యూగినియాలో జపానుసేనల సంచలనము

న్యూగినియాలోని మోరెస్బీరేవును పట్టుకొనుటకు ఉత్తరపుదైపునుండి జపానుసేనలు వచ్చుచున్నవి. ఆ జపానుసేనలతో పోరాటము జరిగెను.

సొలొమోను దీవులవద్ద యుద్ధము గత 15 దినములనుండియు జరుగుచునేయున్నది. కాని సొలొమోను దీవులవద్దనున్న మిత్రమండలి సైనికులు చాలాధైర్యంగా పోరాడుచున్నారని లండనులోని డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక వ్రాసెను. అచటి అమెరికను నావికులు కూడా చాలామొండిపట్టుదలతో పోరాడుచున్నవి.

మిత్రమండలి విమానదాడి

టిమారుదీవి జపానువారిచే ఆక్రమింపబడినదైయున్నది. ఆ దీవిమీద మిత్రమండలి విమానాలు దాడిచేసెను. బాంబులు సూటిగా వేయబడెను. క్రిందనుండి విమానఘ్నుఫిరంగులు కాల్పబడెను. మిత్రమండలి విమానాలు క్షేమంగా తిరిగివచ్చెను.

టిమారుదీవిలో మిత్రమండలి సేనలు

టిమారుదీవిలో మిత్రమండలిసేనలు ఇంకను అచటి జపానుసేనలతో పోరాడుచునే యున్నవి.

సొలొమోనుదీవులలో 5 వేల చదరపుమైళ్ల ప్రాంతం అమెరికనులు ఆక్రమించిరి

న్యూయార్కు, ఆగస్టు 17.—

సొలొమోనుదీవులలో 5 వేల చదరపు మైళ్ల ప్రాంతమును అమెరికనులు ఆక్రమించిరి కానిసొలొమోనుదీవులలోయుద్ధమింకను కొంతకాలము జరుగుచునే యుండును. వారుగెల్చినది వీరివశమవుతూ వీరుగెల్చినది వారివశమగునూ ఉయ్యాల యూగినట్లుగా సాగుచుండును.

టిమారుమీద మిత్రవిమానదాడి

టిమారుదీవి ఆగ్నేయభాగంలోని ఒక పట్టణంమీద మిత్రమండలి విమానములు దాడిచేసి బాంబులను వేసెను. న్యూగినీలోని కోకోడావద్ద మిత్రమండలి సేనలున్నూ జపానుసేనలున్నూ కొలదిగా పోరాడెను.

పసిఫిక్కులోని మరికొన్ని దీవులను అమెరికనులు ఆక్రమిస్తారు

ఆదివారంనాడు రేడియోలో అమెరికను నౌకాశాఖాధ్యక్షవర్గ కమిటీ సభ్యుడగు సెనెటరు టైడింగ్సుగారి లిట్లు చెప్పిరి:—

పసిఫిక్కుమహాసముద్రములో మరికొన్ని దీవులను వశపరచుకోవలె నని అమెరికా ప్రభుత్వం సంకల్పించి యున్నది. ఆస్ట్రేలియాకు, న్యూజిలాండుకు అమెరికానుండి సరకులనావలు నిరాటంకముగా పోగల్గుటకై మార్గమధ్యమందున్న లంకలను జపానువారి వశములోనుండి అమెరికావారు తీసికోవలెనని యుద్దేశించియున్నారు.

సొలొమోను దీవులవద్ద యుద్ధము

లండను, ఆగస్టు 17:—

అమెరికను నౌకాశాఖవారు యీ క్రింది వివరములను ప్రకటించిరి:—

సొలొమోను దీవులమీద అమెరికనులు ఆకస్మికంగా దండెత్తి 3. 18 జపానువి జలవిమానములు పడగొట్టబడెను. ఇంతవరకు 36 జపాను జలవిమానాలు అమెరికనులచే పడగొట్టబడెను.

టులాగీదీవివద్ద అమెరికను సేనలు దిగెను. చాలా మంది జపాను సైనికులు యుద్ధఖైదీలుగా పట్టుకొనబడిరి. పట్టుకొనబడిన స్థావరములను అమెరికనులు కట్టుగిట్టం చేసికొనిరి.

అమెరికను నావలలో ఎన్ని నష్టమైనవో ఆ లెక్క వివరములను ఇప్పుడు ప్రకటింపవీలులేదు. కారణమేమనగా, అట్టి వివరములు శత్రువుకు ఎక్కువగా ఉపయోగపడగలవు.

భారత అసెంబ్లీ త్వరలో జరుగునని తెలియుట

ఢిల్లీ, ఆగస్టు 17:—

భారత అసెంబ్లీ, కౌన్సిలును వెంటనే సమావేశపరచవలెనని కొంతమంది సభ్యులు ఇండియాదొరతనమువారికి వ్రాశారు. వారు దీనికి అంగీకరించారనిన్నీ ఆక్టోబరు 26వ తేదీకి ముందుగానే భారతఅసెంబ్లీసభ జరుగుతుందనిన్నీ ఆ సభలో సభ్యులు రాజకీయ స్థితిని గురించిన తీర్మానములు ప్రవేశపెట్టి చర్చ కవకాశమును కలిగించుటకు ప్రయత్నిస్తారనిన్నీ తెలిసింది. (అ. ప్రె.)

భారతముస్లింలీగు కార్యసంఘసభ

సభవారి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 17:—

ఈవారాంతమున మళ్లీ భారతముస్లిం లీగు కార్యసంఘ సభ జరిగింది. మధ్యాహ్నము 1½ గంటలకు సభ ప్రారంభించబడెను. రేపు సాయంకాలము 5 గంటలకు మళ్లీ సభ జరుగుతుంది. నేడు సభ ముగియగానే కార్యదర్శి విలేఖరులతో యీలాగు చెప్పాడు.

"ఇతరదేశములోను విదేశములలోను జరుగుతున్న రాజకీయ యుద్ధపరిస్థితులనుగూర్చి నేడు సభ్యులు చర్చించారు. చిత్తుతీర్మానములను వ్రాయుటకు ఒక ఉపసంఘమును నియమించారు. వాటిని గురించి రేపు కార్యసంఘసభలో చర్చ జరుగుతుంది. (అ. ప్రె.)

సర్ సప్రూగారు ఢిల్లీ వెళ్లరు

అలహాబాదు, ఆగస్టు 17:—

సర్ తేజబహాదరు సప్రూగారు ఢిల్లీ వెళ్లరని నిర్ధారణగా తెలిసింది. (అ. ప్రె.)

కరాచీలో అరెస్టులు కాలేజీలు మూయబడుట

కరాచీ, ఆగస్టు 17:—

కరాచీ పోర్టుట్రస్టు కార్మికుల సంఘం అధ్యక్షుడున్నూ మ్యునిసిపల్ సంఘసభ్యుడున్నూ అయిన ఘులామాలీ గారిని యీవారాంత కరాచీలో అరెస్టుచేశారు.

కరాచీలో కాలేజీలన్నీ యీనెల 23 వ తేదీవరకున్ను మూసివేయబడెనని డి. జె సింధుకాలేజీ ప్రిన్సిపాలు వ్రాశాడు. (అ. ప్రె.)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 18:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకంమెషిన్‌పప్పు ఆఫీసురకం	52-0-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	97-8-0
ఎక్సెల్లర్ 99-0-0	99-8-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-6-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుసెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	134-0-0

చక్కెర

"సమస్తిపూరు"	37-4-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 18:—	1-30 గం.
నవరను 1-కి (టోకుధర)	39-8-0
నవరను 1-కి (చిల్లరధర)	39-10-0
గోల్డుమూసా తులము 1-కి	52-10-0
సీమవెండి తులము 100-కి (రెడి)	86-0-0
వెండి తులం 1-కి	0-14-0

లోహపుమార్కెటు

మదరాసు, ఆగస్టు 18:—

జింకుమలాముతేకలు:—డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 44-0-0

26 ,, ,, బండిలు	64-0-0

సాదారేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 48-0-0

,, 26 గేజి రూ	55-0-0

మెటల్‌షీట్సుగుండ్రనివి యం. యస్. చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)

పలం. యస్. గుండ్రనివి 3/16	90-0-0		
1/4	54-0-0	5/16	50-0-0
3/8	40-0-0	1/2" టు 1"	38-0-0

కడ్డీలు వివిధ పైజులవి హండ్రెడ్వెయిటు 35-0-0 రూపాయలనుండి 40-0-0 రూపాయల వరకు.

స్వీడిష్‌కడ్డీలు ¼" టు ½" × 1"టు3"	70-0-0
ఆక్సిల్ కడ్డీలు 1⅛" నుండి 2	40-0-0

(ఉక్కు-రేకులు బొరంవెల)

(ధరలు నూటికి ప్రకారం)

4" × 2" × 2 రేకులు బా. 1-కి	50-0-0
యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు 3/16" టు ⅜"	55-0-0
యం. యస్. అంగిల్సు ¼" రూ.	45-0-0;
,, ,, 3/16" రూ.	45-0-0;
,, ¼" రూ. 55-0-0 హండ్రెడ్ వెయిట్	
యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2"	55-0-0
,, ⅛" × 1" టు 1¾"	45-0-0
ముళ్లతీగె 75 పౌనుల చుట్ట 1 కి	45-0-0

శ్రీస్వామి రత్నపురుషవతేహ్యం

బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ఒక్క చుక్క యొక్క అద్భుత గుణము

ఈ ఔషధమును అమెరికాదేశపు వైద్యుడొకడు కనిపెట్టెను

"విజియసుధార్"

(రిజిస్టర్డు)

ఈ ఔషధముయొక్క గుణమును తెల్సుకొన గోరువారికి యివ్వబడును. ఒక చుక్కను వాడినంతమాత్రమునే, బలహీనతను, నపుంసకత్వమును పోగొట్టును. అమెరికా దేశపు వైద్యుడు దీనిని తయారుచేసెను, దీనిని వాడినంతమాత్రమునే, మీపు ఉత్సాహము కల్గును. ఒక్కసీసా వెల రు. 2-6-0 పోస్టేజి అధికము. ఒకేసారి రెండుసీసాలను కొనువారికి పోస్టేజి ఉచితము.

షరా:—దీనియొక్క గుణమును మేము గ్యారంటీ చేయుదుము, కాన, యెవరికైనా గుణమివ్వనిచో వెల వాపసు చేయుదుము. h (2-108)

AMAR AYURVEDIC PHARMACY (A. Pt. M.) P. B. 232, Lahore.

రాయల్ ఇండియన్ నేవీ
ఇండియన్ ఆర్మీ
ఇండియన్ ఏర్‌ఫోర్సు

టెక్నికల్‌బ్రాంచీలకు రెక్రూటుమెంటు.

బెజవాడ, గవర్నరుపేటయందు ఒక టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసు స్థాపింపబడినది.

విశాఖపట్టణము, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలనుంచి దరఖాస్తులు, భోగట్టాలకు యీదిగువఅడ్రసునకు వ్రాసుకొనవలెను:

అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరు, గవర్నరుపేట, బెజవాడ.

అసమానమైన రేడియం ఎమరి



రేడియం ఎమరీ తగినగ్రేడెడ్ గ్రెయిలులో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ రైసుమిల్లులు, సిండి మరలు, ఎమరీ పేపరు, ఎమరీనుడ్డ తయారుచేయుటకు, గ్రైండింగ్ పీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు, నోరి బిల్డింగ్ (మైసూరు సంస్థానము)

రేడియం ఎమరీ దినువచోటగూడ దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, ఎంమారి వీరయ్యవీధి, బెజవాడ.

మహా సూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది

తు॥ 1-కి రు. 5.

ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

తెల్లవారి పడకనుండి లేచువిధానము

ఈక్రింది మార్గమును అనుసరింపుడు:

1 ఒడలు విరుచుట

2 శిరోజములను దట్టముగా పెరిగి యౌవనవంతముగా నుండుటకు నారికేళ కేశతైలమును బాగుగా తలకు రుద్దుట.

3 తరువాత బ్రష్‌తోగాని, దువ్వెనతోగాని దువ్వుట. ఈ సువాసనయుతమైన నారికేళ కేశతైలము మీ కురులకు కాంతిని, మృదుత్వమును చేకూర్చును.

మీ కేశములు ఆరోగ్యవంతముగా, మనోహరముగా నుండుటకు ఎల్లప్పుడు సువాసనయుతమైన నారికేళ కేశతైలమును ఉపయోగించుడు. అన్ని గొప్ప అంగళ్ళలో దొరకును.

సువాసనయుతమైన నారికేళ కేశతైలము

టామ్‌కో సేల్సు డిపార్టుమెంటు, A TATA PRODUCT మదరాసు అండు సికింద్రాబాదు.

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం.

బొంబాయివారిచే తయారుచేయబడినది.

చ్యవనప్రాసలేహ్యం

క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20పౌ॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ. ఏ. అండు కో ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

మలేరియా అంటువ్యాధి

ఇంతకు పూర్వము అంటువ్యాధి ప్రబలియున్నప్పుడు హార్లిక్స్ ఫారశీగా ఇవ్వబడెను. దీనినుండి మితిలేని తృప్తి, గుణము గలిగినది. రోగులకు ముఖ్యముగా గమనించవలసినది ఆహార విషయమే. జ్వరపు విషము నరస్నాయువులలో ప్రవేశించి రోగిని నశక్తునిగా జేయును. కడుపు బలహీనముగా నుండుటచే ఏ ఘన ఆహారము గ్రహించదు. ఇట్టి సందర్భములో హార్లిక్స్ చాల యోగ్యమైన ఆహారమని డాక్టర్లు గ్రహించినారు. ఇది జీర్ణకోశమున కేలాటి హానిగలుగజేయదు.

ఇది వందకు వంద పుష్టి నిచ్చునది గనుక కోల్పోయిన శక్తి సామర్థ్యమును త్వరలో చేకూర్చును.

జ్వరమునుండి రక్షణ పొందుటకు ప్రతి ఇంటను హార్లిక్స్ ఉండి తీరవలసినది.



హార్లిక్స్

కోల్పోయిన శక్తి చైతన్యములనుచేకూర్చును

Rs. 5000 REWARD



దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

ఇందులోనికి తక్కువ జాగుచేయుము. 40 రోజులో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, [illegible] (పైచార్జీతో)

G. Murthy, Chicacole.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.